# వరి

మన రాష్ట్రంలో వరి ప్రధానంగా ఖరీఫ్ మరియు రబీ పంట కాలాల్లో, పలు వాతావరణ పరిస్థితుల్లో సాగుచేయబడుతుంది. వరి ఖరీఫ్‌లో సుమారుగా 28.03 లక్షల హెక్టార్లలోను, రబీలో సుమారుగా 15.84 లక్షల హెక్టార్లలో సాగుచేయబడుతూ సుమారు 142.10 లక్షల టన్నుల ఉత్పత్తినిస్తుంది. ఖరీఫ్‌లో దిగుబడి ఎకరాకు 1196 కిలోలు, రబీలో 1472 కిలోలు మరియు సరాసరి దిగుబడి 1295 కిలోలు.

**పట్టిక 1 : వివిధ పంటకాలాలు**

| ప్రాంతం | మొదటి పంట | రెండవ పంట | మూడవ పంట |
|---|---|---|---|
| కోస్తా ఆంధ్ర | సార్వా(జూన్-నవంబరు) | దాళ్వా(నవంబరు-మార్చి) | వేసవి(మార్చి-జులై) (అపరాలు) |
| తెలంగాణా | ఆబి (జూన్ - నవంబరు) | తాబి (డిసెంబరు-ఏప్రిల్) | కత్తెర (మార్చి-జులై) (అపరాలు) |
| రాయలసీమ | వానకారు (జూన్-డిసెంబరు) | ఎండకారు(నవంబరు-మార్చి) | మొక్కడుగు (ఫిబ్రవరి-మే),<br>ఎడగారు (మే-ఆగష్టు) |

**వరి వంగడాల ఎంపిక :** వివిధ ప్రాంతాలకు అనువైన వరివంగడాల వివరాలు పట్టిక -2 మరియు 3లో పొందుపరచటమైనది.

**విత్తనశుద్ధి :** కిలో విత్తనానికి మూడు గ్రాముల కార్బండైజిమ్‌ను కలిపి 24 గంటల తరువాత నారుమడిలో చల్లుకోవాలి. దంపనారు మళ్ళకయితే లీటరు నీటికి ఒక గ్రాము కార్బండజిమ్‌ను కలిపి, ఆ ద్రావణంలో విత్తనాలను 24 గంటలు నానబెట్టి, 24 గంటలు మండెకట్టి మొలకలను దంప నారుమడిలో చల్లుకోవాలి. కిలో విత్తనాలు నానబెట్టటానికి లీటరు మందు నీరు సరిపోతుంది.

**వరి విత్తనాల్లో నిద్రావస్థను తొలగించటం :** కోత కోసిన వెంటనే విత్తనాలను వాడుకోవాలంటే వరి గింజల్లోని నిద్రావస్థను తొలగించి అధిక మొలకశాతం రాబట్టటానికి, లీరు నీటికి తక్కువ నిద్రావస్థ వున్న విత్తనాలకైతే 6.3 మి.లీ. లేదా విజేత లాంటి ఎక్కువ నిద్రావస్థ వున్న విత్తనాలకైతే 10 మి.లీ. గాఢ నత్రికామ్లం కలిపి ఆ ద్రావణంలో 24 గంటలు నానబెట్టి మరో 24 గంటల పాటు మండెకట్టాలి.

**విత్తనమోతాదు (ఎకరానికి) :** నాటే పద్ధతికి : 20-25 కిలోలు, వెదజల్లటానికి(గరువు భూముల్లో) : 24-30 కిలోలు, వెదజల్లటానికి(గోదావరి జిల్లాల్లో) : 16-20 కిలోలు, గొర్రుతో విత్తటానికి (వర్షాధారపు వరి) : 30-36 కిలోలు, శ్రీ పద్ధతిలో 2 కిలోలు.

**పట్టిక 2 : వివిధ ప్రాంతాలకు (సిఫారసు చేయబడిన) వరి రకాలు**

| పంటకాలం/ పరిస్థితి | కృష్ణా మండలం | గోదావరి మండలం | ఉత్తర కోస్తా మండలం | దక్షిణ మండలం | ఉత్తర తెలంగాణా మండలం | మధ్య తెలంగాణా మండలం | దక్షిణ తెలంగాణా మండలం | అల్పవర్ష ప్రాంత మండలం | ఉన్నత శ్రేణి గిరిజన మండలం |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 1. ఎర్లీ ఖరీఫ్, ముందుగా నాట్లు వేయటానికి | – | – | పుష్పల కాటన్ దొర సన్నాలు | భరణి, నిధి శ్రావణి, సోమశిల | ఓరుగల్లు సాంబ మషూరి | ఓరుగల్లు సాంబ మషూరి | – | – | పుష్కల, రాశి, ఐ.ఆర్.–64 |
| 2. సార్వా, సాధారణ పరిస్థితుల్లో | స్వర్ణ, చైతన్య, కృష్ణవేణి, ప్రతిభ, దీప్తి, సూర్య, బాపట్ల సన్నాలు ఇంద్ర, ప్రకాశం జిల్లాకు శ్రీరంగ, ఎన్ఎల్ఆర్–9674, పార్థివ, స్వర్ణముఖి | స్వర్ణ, చైతన్య, కృష్ణవేణి, ప్రతిభ, సూర్య తొలకరి, గోదావరి, ఇంద్ర, అమర | శ్రీకాకుళం, సన్నాలు, స్వర్ణ, చైతన్య, వసుంధర సోనా మషూరి శ్రీకుర్మ, విజేత | పెన్నా, సింహపురి, తిక్కన, పినాకిని, సావిత్రి, శ్రీరంగ, ఎన్ఎల్ఆర్–9674,వేదగిరి పార్థివ | విజేత, కేశవ, భద్రకాళి, పోతన, ఇందూర్ సాంబ, కావ్య, వర్ష, తెల్లహంస, పేలాల వడ్లు, జగిత్యాల సన్నాలు, పొలాసప్రభ వరంగల్ సన్నాలు, జగిత్యాల, సాంబ, మానేర్‌సోన | విజేత, కేశవ శివ, భద్రకాళి, పోతన, కావ్య, దివ్య, తెల్ల హంస, జగిత్యాల సన్నాలు, పొలాస ప్రభ, వరంగల్ సన్నాలు, రామప్ప | సాంబమషూరి, సాగర్ సాంబ, ఎర్లీసాంబ, రాజవడ్లు, చందన్, కావ్య, సలీమ, సత్య, ఎర్ర మల్లెలు, తెల్ల హంస, సుమతి, తారామతి | సాంబ మషూరి, సోనా మషూరి, దీప్తి, నంద్యాల సన్నాలు | శ్రీకాకుళం సన్నాలు, ఫల్గుణ, వసుంధర, సురక్ష, విజేత |
| 3. సార్వాలో నారుమడిలో ఆలస్యమై, ముదురు నారు నాటటానికి అనువైన రకాలు | స్వర్ణ, ఇంద్ర, బాపట్ల సన్నాలు, అమర | స్వర్ణ చైతన్య, ఇంద్ర, అమర | శ్రీకాకుళం సన్నాలు, స్వర్ణ | సింహపురి, తిక్కన, శ్రీరంగ, స్వర్ణముఖి, పార్థివ | స్వర్ణ, వరంగల్ సన్నాలు | స్వర్ణ, వరంగల్ సన్నాలు | స్వర్ణ, ఫల్గుణ, సురేఖ, కావ్య, ఎర్రమల్లెలు, తెల్లహంస, పోతన, సాంబ మషూరి | సాంబ మషూరి, సోనామషూరి | సోనామషూరి |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 4. దోమపోటు ఆశించే ప్రాంతాలకు | చైతన్య, కృష్ణవేణి,దీప్తి, ఇంద్ర, అమర | చైతన్య, కృష్ణవేణి, దీప్తి, ఇంద్ర, గోదావరి, అమర | చైతన్య, దీప్తి, విజేత | దీప్తి, విజేత | – | – | – | దీప్తి | దీప్తి, విజేత |
| 5. ముంపు ప్రాంతాలకు | బాపట్ల సన్నాలు, స్వర్ణ, కృష్ణవేణి, ఇంద్ర | బాడవ మషూరి, ఇంద్ర, స్వర్ణ | శ్రీకాకుళం సన్నాలు, బాడవమషూరి | బాడవమషూరి, సావిత్రి | – | – | – | – | స్వర్ణ |
| 6. చౌడుభూములకు | దీప్తి, వికాస్, వేదగిరి, సోమశిల | స్వర్ణ, దీప్తి, | దీప్తి, వికాస్, సోమశిల | వేదగిరి, స్వర్ణముఖి, సోమశిల | వికాస్ | వికాస్ | వికాస్ | – | – |
| 7. సార్వాలో ఆలస్యంగా నాటటానికి | స్వర్ణ, చైతన్య, విజేత, కాటన్ దొర సన్నాలు | స్వర్ణ, చైతన్య, విజేత, కాటన్ దొర సన్నాలు | వసుంధర, సురక్ష, వంశి, కాటన్‌దొర సన్నాలు | స్వర్ణముఖి, స్వాతి, శ్రావణి, సత్య, అపూర్వ | కేశవ, సురేఖ, పోతన, దివ్య, భద్రకాళి, ఇందూర్ సాంబ, శివ, ఎర్రమల్లెలు | కావ్య, సురేఖ, ఎర్రమల్లెలు, తెల్లహంస, | సురేఖ, కావ్య, ఎర్రమల్లెలు, సత్య, తెల్ల హంస, కృష్ణ హంస, రాజవడ్లు | సాంబ మషూరి సోనామషూరి, నంద్యాల సన్నాలు, సత్య, స్వాతి, సోమశిల, శ్రావణి | – |
| 8. వర్షాధారపు మెట్ట ప్రాంతాలకు | యంటియు–9993, మారుటేరు సన్నాలు, వరాలు | యంటియు–9993, మారుటేరు సన్నాలు, వరాలు | పుష్కల, యంటియు–9993, మారుటేరు సన్నాలు, వరాలు, శ్రీ సత్య | – | యంటియు–9993, రుద్రమ, వరాలు | – | – | – | పుష్కల, యంటియు–9993, మారుటేరు సన్నాలు, శ్రీ సత్య |
| 9. ఆరుతడి ప్రాంతాలకు | స్వర్ణ, యంటియు–9993, మారుటేరు సన్నాలు, స్వర్ణ ముఖి, కాటన్ దొర సన్నాలు, విజేత | స్వర్ణ, యంటియు–9993, మారుటేరు సన్నాలు, కాటన్‌దొర సన్నాలు, విజేత | స్వర్ణ, సోనా మషూరి, కాటన్‌దొర సన్నాలు, విజేత | తిక్కన, స్వర్ణముఖి, విజేత | వరాలు | వరాలు | స్వాతి, నంద్యాల సన్నాలు | – | – |

**పట్టిక 3 : దాళ్వా సాగుకు అనువైన వరి రకాలు**

| పంటకాలం/ పరిస్థితి | కృష్ణా మండలం | గోదావరి మండలం | ఉత్తర కోస్తా మండలం | దక్షిణ మండలం | ఉత్తర తెలంగాణా మండలం | మధ్య తెలంగాణా మండలం | దక్షిణ తెలంగాణా మండలం | అల్పవర్ష ప్రాంత మండలం | ఉన్నత శ్రేణి గిరిజన మండలం |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 1. సాధారణ పరిస్థితుల్లో | కాటన్‌దొర సన్నాలు, విజేత, ఐఆర్ 64, జగిత్యాల సన్నాలు, నెల్లూరుమషూరి | కాటన్‌దొర సన్నాలు, విజేత, ప్రభాత్, ఐఆర్ 64, జగిత్యాల సన్నాలు, నెల్లూరుమషూరి | పుష్కల, కాటన్‌దొర సన్నాలు, విజేత | స్వర్ణముఖి, స్వాతి, విజేత, అపూర్వ, కాటన్‌దొర సన్నాలు, జగిత్యాల సన్నాలు, నెల్లూరుమషూరి | దివ్య, ఎర్రమల్లెలు, ఇందూర్ సాంబ, వరంగల్ సన్నాలు | దివ్య, ఎర్ర మల్లెలు, వరంగల్ సాంబ, వరంగల్ సన్నాలు, ఇంరూర్ సాంబ | సురేఖ, కావ్య, కేవశ, తెల్ల హంస, సత్య | స్వాతి, సత్య, రాశి, నంద్యాల సన్నాలు, కాటన్‌దొర సన్నాలు, నెల్లూరు మషూరి | పుష్కల, కాటన్‌దొర సన్నాలు, విజేత |
| 2. ఆలస్యంగా వేయటానికి | కాటన్‌దొర సన్నాలు | కాటన్‌దొర సన్నాలు | పుష్కల, కాటన్‌దొర సన్నాలు | స్వాతి,శ్రావణి, సత్య, సోమ శిల, విజేత, కాటన్‌దొర సన్నాలు | తెల్లహంస, సత్య, రాశి, కేశవ, వర్ష, పోతన, ఐఆర్ 64 | తెల్లహంస, రాశి, కేశవ, వర్ష, పోతన, ఐఆర్ 64 | ఎర్రమల్లెలు, ప్రసన్న, రాశి, పోతన, ఐఆర్ 64, కృష్ణ హంస | స్వాతి, శ్రావణి, సత్య, రాశి | పుష్కల, ఐఆర్ 64, అభయ, రాశి |
| 3. దోమపోటు ఆశించే ప్రాంతాలకు | విజేత, కాటన్‌దొర సన్నాలు | విజేత, కాటన్‌దొర సన్నాలు | విజేత, కాటన్ దొర సన్నాలు | దీప్తి, విజేత, కాటన్‌దొర సన్నాలు | కాటన్‌దొర సన్నాలు | కాటన్‌దొర సన్నాలు | కాటన్‌దొర సన్నాలు | – | కాటన్‌దొర సన్నాలు |
| 4. చౌడు పొలాలకు | సోమశిల | – | సోమశిల | సోమశిల | వికాస్ | వికాస్ | వికాస్ | – | – |

**పట్టిక 4 : వరి రకాల పంటకాలం, దిగుబడి మరియు ఇతర గుణగణాలు**

| రకం | ఋుతువు | పంటకాలం (రోజుల్లో) | దిగుబడి (ఎకరాకు టన్నుల్లో) | గింజ నిద్రావస్థ (వారాలు) | పురుగులు, తెగుళ్ళను తట్టుకొనే శక్తి | గుణగణాలు |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| స్వర్ణ (యంటియు-7029) | ఖరీఫ్ | 150 | 3.0 | 3 | ఎండాకు తెగులు | వివిధ రకాల భూముల్లోను, వాతావరణ పరిస్థితుల్లోను, రెండు పంటలు పండించు ప్రాంతాలకు స్థిరమైన దిగుబడి నిచ్చే సన్నని గింజ గల రకం. తక్కువ నత్ర జనితో అధిక దిగుబడి నిస్తుంది. చేను మీద గింజ మొలకెత్తదు. చౌడు భూమిలో కూడా పండించవచ్చు. |
| చైతన్య (యంటియు-2067) | ఖరీఫ్ | 150 | 2.5 | 4 | సుడిదోమ | క్రిష్ణా-గోదావరి డెల్టాకు అనుకూలం. చేను పడిపోదు. సన్న బియ్యం. |
| కృష్ణవేణి (యంటియు-2077) | ఖరీఫ్ | 150 | 2.5 | 4 | సుడిదోమ | సన్నబియ్యం. గింజ చేను మీద రాలే స్వభావం ఉంది. అందువల్ల కర్ర పచ్చి మీద కోయటం మంచిది. |
| వజ్రం (యంటియు-5249) | ఖరీఫ్ | 150 | 2.5 | 4 | సుడిదోమ | సన్నబియ్యం. |
| ప్రతిభ (యంటియు-5293) | ఖరీఫ్ | 155-160 | 3.0 | 2 | సుడిదోమ | మిక్కిలి సన్నబియ్యం. అన్నానికి బాగుంటుంది. |
| దీప్తి (యంటియు-4870) | ఖరీఫ్ | 150 | 2.5 | 5 | సుడిదోమ, కొంతమేర ఎండాకు తెగులు, టుంగ్రోవైరస్ | చేను పడిపోదు. సన్నబియ్యం. చౌడు పొలాలకు కూడా అనువైనది. |
| నంది (యం.టి.యు.-5182) | ఖరీఫ్ | 150-155 | 2.5 | - | సుడిదోమ | గింజ సన్నం. కె.సి. కాల్వ ప్రాంతాలకు అనువైనది |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|
| తొలకరి (యంటియు-1031) | ఖరీఫ్ | 155 | 2.5 | | సుడిదోమ, ఎండాకు తెగులు | కాండం దళసరి, చేను పొలంపై పడిపోదు. గింజ తెలుపు. |
| గోదావరి (యంటియు-1032) | ఖరీఫ్ | 150 | 2,5 | | సుడిదోమ | గింజ సన్నరకం. ఎరుపు గింజ, కాండం దళసరి. |
| ఇంద్ర (యంటియు-1061) | ఖరీఫ్ | 150 | 2.5 | | సుడిదోమ | సన్నగింజ, తెలుపు, 2-3 వారాల నిద్రావస్థ, చేనుపై పడిపోదు. 10 రోజులు ముంపును తట్టుకొనును. |
| బాపట్ల సన్నాలు (బిపిటి 1768) | ఖరీఫ్ | 165 | 2.5 | | ఎండాకు తెగులు | సన్నగింజ, క్రిష్ణా పశ్చిమ డెల్టాకు అనువైనది. 10 రోజుల ముంపును తట్టుకొనును. |
| బాడవ మషూరి (పియల్ఎ-1100) | ఖరీఫ్ | 160 | 2.5 | - | | నీరు నిల్వవుండు పల్లపు ప్రాంతాలకు అనువైన రకం. గింజలు సన్నగా మషూరి రకాన్ని పోలి వుంటాయి. గింజ సులువుగా రాలే స్వభావం ఉంది. కోత సమయంలో వర్షమొస్తే గింజ మొలకెత్తు తుంది. |
| విజేత (యంటియు-1001) | ఖరీఫ్<br>రబీ | 140<br>120 | 2.5<br>3.2 | 6 | సుడిదోమ, అగ్గితెగులు | కోస్తా జిల్లాల్లో రెండు పంటలు పండించటానికి అనుకూలమైనది. సన్నబియ్యం. జింకు ధాతు లోపానికి తట్టుకొనలేదు. |
| కాటన్‌దొర సన్నాలు (యంటియు-1010) | రబీ | 120 | 3.2 | 3 | సుడిదోమ, అగ్గితెగులు కొంత వరకు | గింజ ఐ.ఆర్.64 లాగా సన్నరకం. జింకు లోపం విజేతలో వచ్చినట్లుగా రాదు. ఐ.ఆర్.64, విజేత సాగుచేసే ప్రాంతాల్లో అనుకూలం. |
| ప్రభాత్ యంటియు-3626) | ఖరీఫ్<br>రబీ | 135 | 2.5<br>3.2 | 3 | అగ్గితెగులు | గోదావరి జిల్లాల్లో దాళ్వాకు అనువైనది. చేను పడిపోదు. ముతక బియ్యం. |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|
| సోనామషూరి (బిపిటి-3291) | ఖరీఫ్ | 135-140 | 2.5 | 2 | అగ్గితెగులు | గింజసన్నం |
| ఐఆర్-64 | రబీ | 120 | 3.0 | 2 | అగ్గితెగులు | అతి సన్న బియ్యం. |
| సూర్య బిపిటి-4358) | ఖరీఫ్ | 145 | 2.5 | - | సుడిదోమ | సన్నబియ్యం. నాగార్జునసాగర్ ప్రాజెక్టు మరియు క్రిష్ణా పశ్చిమ డెల్టాలోను అనుకూలం. |
| నంద్యాల సన్నాలు (యన్‌డియల్ఆర్-8) | ఖరీఫ్ రబీ | 135 125 | 3.0 | - | దోమకు కొంత వరకు | నీటి ఎద్దడికి తట్టుకునే సన్నగింజ రకం. గింజ సాంబ మషూరిని పోలి యుంటుంది. |
| రాశి (ఐఇటి-1444) | ఖరీఫ్ రబీ | 115 | 2 | - | - | జింకు ధాతు లోపాన్ని తట్టుకోగలదు. వర్షాభావ పరిస్థితిలో కూడా నిలువ గలదు. |
| యం.టి.యు.-9993 | ఖరీఫ్ | 110 | 1.2 (మెట్టలో) 1.5 (ఆరుతడి) | 2 | అగ్గితెగులు | వర్షాధారపు పంటగా/ఆరుతడి పైరుగా అనువైనది. |
| మారుటేరు సన్నాలు (యంటియు-1006) | ఖరీఫ్ | 110-115 | 1.2 (వర్షాధారం) 1.5 (ఆరుతడి) | - | | వర్షాధారపు పంటగా/ ఆరుతడి పైరుగా అనువైనది. అతి సన్నగింజ. |
| ఫల్గుణ (ఆర్‌పిడబ్ల్యు 6-17) | ఖరీఫ్ | 140-145 | 2.5 | 3 | ఉల్లికోడు, అగ్గితెగులు | గింజ పొడవుగా నాణ్యత కలిగి వుంటుంది. గోదావరి డెల్టా మరియు నాగార్జునసాగర్ ప్రాంతాలకు అనువైనది. |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|
| పుష్కల (ఆర్‌జియల్-2624) | షష్ఠికం | 105 | 2.0 | - | - | సన్నబియ్యం. అధిక దిగుబడి నిచ్చే వర్షాధారపు పంటగా ఉపయోగించవచ్చు. |
| వసుంధర (ఆర్‌జియల్ -2538) | ఖరీఫ్ | 135 | 2.5 | - | ఉల్లికోడు | ఆలస్యంగా విత్తి (ఆగష్టు-సెప్టెంబర్) ఆలస్యంగా నాటటానికి అనువైనది. |
| మహేంద్ర (ఆర్‌జియల్-1750) | ఖరీఫ్ | 150 | 2.5 | - | - | గింజ చాలా సన్నం. నారుమడిలో ఆలస్యమైనా తట్టుకొంటుంది. లోతట్టు పొలాలకు అనువైనది. |
| వంశి | ఖరీఫ్ | 130-135 | 2.5 | - | - | గింజ సన్నం. నీటి ఎద్దడికి తట్టు కొంటుంది. ఆలస్యంగా సాగు చేయటానికి అనువైనది. |
| సురక్ష | ఖరీఫ్ | 125 | 2.5 | - | ఉల్లికోడు | - |
| శ్రీకాకుళం సన్నాలు (ఆర్‌జియల్-2537) | ఖరీఫ్ | 165 | 3.0 | - | ఉల్లికోడు | మిక్కిలి సన్న బియ్యం. 60 రోజుల వరకు నాటుకొనవచ్చు. చేను పడిపోదు. |
| క్రొత్తమొలగొలుకులు 74 (యన్‌యల్‌ఆర్-9674) | ఖరీఫ్ | 165-170 | 2.5 | - | అగ్గితెగులు కొంతవరకు | గింజ వెన్నుపై మొలకెత్తదు. గింజలు యన్‌యల్‌ఆర్-9672 కంటె నాణ్యమైనవి. |
| పినాకిని (యన్‌యల్‌ఆర్9672 -96) | ఖరీఫ్ | 160 | 2.5 | - | అగ్గితెగులు | ధాన్యం మొలగొలుకులను పోలి వుంటుంది. |
| తిక్కన యన్‌యల్‌ఆర్-27999) | ఖరీఫ్ | 165 | 2.5 | - | అగ్గితెగులు | ధాన్యం మొలగొలుకులను పోలి వుంటుంది. |
| సింహపురి (యన్‌యల్‌ఆర్-28600) | ఖరీఫ్ | 160-170 | 3.0 | - | అగ్గితెగులు | ధాన్యం మొలగొలుకులను పోలి వుంటుంది. ముదురు నారు నాటుటకు అనువైనది. |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|
| శ్రీరంగ (యన్‌యల్‌ఆర్-28523) | ఖరీఫ్ | 170 | 2.5 | – | అగ్గితెగులు | సన్నబియ్యం. ముదురు నారు నాటటానికి అనువైనది. |
| స్వర్ణముఖి (యన్‌యల్‌ఆర్-145) | ఎర్లీరబీ | 135 | 3.2 | – | అగ్గితెగులు | నీటి ఎద్దడిని తట్టుకొంటుంది. అతి సన్న బియ్యం. చౌడును తట్టు కొంటుంది. |
| వేదగిరి (యన్‌యల్‌ఆర్-33641) | ఖరీఫ్ | 150-155 | 2.5 | – | అగ్గితెగులు, టుంగ్రోవైరస్ | గింజ మధ్యస్థ సన్నం. చౌడును తట్టు కొంటుంది. మొలగొలుకులు వేసే ప్రాంతాల్లో అనువైనది. |
| భరణి (యన్‌యల్‌ఆర్-30491) | ఎర్లీ ఖరీఫ్ (వేసవి) | 125 | 2.5 | – | టుంగ్రోవైరస్ | సన్నబియ్యం. నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో ఎడగారు పంట కాలానికి అనుకూలమైనది. |
| సోమశిల (యన్‌యల్‌ఆర్-33358) | అన్ని కాలాలకు | 105-110 | 2.5 | – | అగ్గితెగులు | బియ్యం అతిసన్నం. ఎగుమతికి అనువైనది. చౌడు భూముల్లో కూడా సాగుకు అనుకూలం. |
| స్వాతి (యన్‌యల్‌ఆర్-33057) | రబీ | 125 | 2.5 | – | అగ్గితెగులు | మిక్కిలి సన్నబియ్యం. ఐ.ఆర్.20కి ప్రత్యమ్నాయంగా సాగు చేసుకోవటానికి అనువైనది. చెరువులు మరియు బావుల క్రింద సాగు చేసుకోవచ్చు. |
| శ్రావణి (యన్‌యల్‌ఆర్-33359) | రబీ | 120 | 2.5 | – | అగ్గితెగులు | ధాన్యం ఐ.ఆర్.36 రకాన్ని పోలి వుంటుంది. నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు అనువైనది. |
| సావిత్రి (సి.ఆర్.1009) | ఖరీఫ్ | 150 | 2.5 | – | – | గింజముతక, దోమకు తట్టుకోదు. ముంపు ప్రాంతాలకు అనుకూలం. |
| అపూర్వ (యన్‌యల్‌ఆర్ 33654) | రబీ ఖరీఫ్ | 135 | 3.0 | – | అగ్గితెగులు | గింజ మధ్యస్థ సన్నం |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|
| తెల్లహంస | అన్ని కాలాలకు | 125 | 2.5 | - | అగ్గితెగులు, ఎండాకు తెగులు | పెరిగే దశలో చలిని కూడా తట్టుకుంటుంది. గింజ పొడవుగా నాణ్యత కలిగి ఉంటుంది. తెలంగాణాలో మరియు పరినర రాష్ట్రాలలో విస్తారంగా పండిస్తున్నారు. |
| క్రిష్ణ హంస | ఖరీఫ్ రబీ | 115-120 | 2.5 | - | అగ్గితెగులు | గింజ నాణ్యత కల్గి ఉంటుంది. చలికి కొంత వరకు తట్టుకొంటుంది. |
| సాంబ మషూరి (బిపిటి 5204) | ఖరీఫ్ | 145-150 | 2.5 | 4 | - | సన్నబియ్యం. వివిధ వాతావరణ పరిస్థితులకు అనుకూలం. |
| సాగర్‌సాంబ (ఆర్‌యన్‌ఆర్ 52147) | ఖరీఫ్ | 140 | 2.5 | 2 | అగ్గితెగులు, ఎండాకు తెగులు | మిక్కిలి సన్న బియ్యం. |
| రాజవడ్లు (ఆర్‌యన్‌ఆర్ 99377) | ఖరీఫ్ | 135 | 2.5 | 1 | ఆకుఎండు తెగులు, అగ్గితెగులు | సన్నబియ్యం |
| చందన్ (ఆర్‌యన్‌ఆర్ 74802) | ఖరీఫ్ | 145 | 2.5 | 1 | సుడిదోమ, అగ్గితెగులు | సన్నబియ్యం |
| ఎర్లీసాంబ (ఆర్‌యన్‌ఆర్‌యం-7) | ఖరీఫ్ | 130-135 | 2.5 | 2 | - | తెలంగాణా, రాయలసీమలో సాంబ మషూరి స్థానంలో సాగుచేయటానికి అనువైనది. |
| సత్య (ఆర్‌యన్‌ఆర్ 1446) | ఖరీఫ్, రబీ | 120 | 2.5 | - | అగ్గితెగులు | గింజ పొడవుగా సన్నగా వుంటుంది. |
| సురేఖ | ఖరీఫ్ | 135 | 2.5 | 2 | ఉల్లికోడు | సన్నబియ్యం. |
| వికాస్ | ఖరీఫ్ | 120-125 | 2.0 | - | - | గింజ చాలా సన్నం. చౌడును తట్టుకొంటుంది. |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|
| సుమతి (ఆర్‌యన్‌ఆర్ 18833) | ఖరీఫ్ | 135-140 | 2.0 | | ఉల్లికోడు, అగ్గితెగులు | సువాసన కల్గిన అతిసన్న గింజ రకం. హెచ్చు నత్రజని వేస్తే గింజ పగులు తుంది. |
| సలీమ (ఆర్‌యన్.ఆర్-29692) | ఖరీఫ్/ రబీ | 135 | 2.5 | - | అగ్గితెగులు, ఎండాకు తెగులు | గింజ సన్నం. |
| పోతన (డబ్ల్యుజియల్ 22245) | ఖరీఫ్ రబీ | 125 | 2.5 | - | ఉల్లికోడు, కాండం తొలుచు పురుగు కొంత వరకు | గింజ పొడవుగా సన్నగా వుంటుంది. |
| కావ్య (డబ్లుజియల్ 48684) | ఖరీఫ్ | 135 | 2.5 | 1 | ఉల్లికోడు | బియ్యం మధ్యస్థ రకం |
| దివ్య (డబ్ల్యుజియల్ 44645) | ఖరీఫ్ రబీ | 125 | 2.5 | 1 | ఉల్లికోడు | గింజ పొడవుగా సన్నగా వుంటుంది. |
| ఎర్రమల్లెలు (డబ్ల్యుజియల్ 20471) | ఖరీఫ్ రబీ | 120 | 2.5 | - | ఉల్లికోడు | నీటి ఎద్దడిని తట్టుకొంటుంది. గింజ పొడవుగా సన్నగా వుంటుంది. |
| కేశవ (డబ్ల్యుజియల్ 3825) | ఖరీఫ్ | 120-125 | 2.5 | - | ఉల్లికోడు | ధాన్యం సన్నగా వుంటుంది. ఖరీఫ్‌లో ఆలస్యంగా నాటటానికి అనువైనది. |
| రుద్రమ (ఆర్‌డిఆర్ 7555) | ఖరీఫ్ | 105 | 2.0 | - | ఉల్లికోడు, ఎండాకుతెగులు | నీటి ఎద్దడి మరియు ఇనుపధాతు లోపాన్ని తట్టుకొంటుంది. దక్షిణ తెలంగాణా ప్రాంతంలో వర్షాధారపు మరియు ఆరు తడి భూములకు అనుకూలం. |
| పేలాల వడ్లు (ఆర్‌డిఆర్- 8702) | ఖరీఫ్ | 135-140 | 2.0 | - | ఉల్లికోడు | ఉత్తర తెలంగాణాలో పేలాలకు అనువైనది. |
| జగిత్యాల సన్నాలు (జెజియల్ 1798) | ఖరీఫ్ | 120-125 | 2.5 | - | ఉల్లికోడు 1, 3, 4 | గింజ సన్నం. సాంబ మషూరి రకాన్ని పోలి వుంటుంది. |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|
| పొలాసప్రభ (జెజియల్ 384) | ఖరీఫ్ | 130–135 | 2.5 | – | ఉల్లికోడు 3 | గింజ సన్నం. నాణ్యత కల్గినది. |
| వరాలు (డబ్ల్యుజియల్ 14377) | ఖరీఫ్/ రబీ, ఎడగారు | 90–95 | 1.6 (వర్షాధారం) 2.5 (ఆరుతడి) | – | ఉల్లికోడు 1,3,5 | గింజ సన్నం. వర్షాధారపు మెట్టకు అనువైనది. |
| రాజేంద్ర | ఖరీఫ్ | 110 | 2.5 | – | – | చలికి, బెట్టకు కొంత వరకు తట్టుకొంటుంది., గింజ ముతక. మెరక భూములకు అనుకూలం. |
| ఓరుగల్లు (డబ్ల్యుజియల్ 47970) | ఖరీఫ్ | 135–145 | 2.0 | – | ఉల్లికోడు | సన్నబియ్యం. |
| భద్రకాళి (డబ్ల్యుజియల్ 3962) | ఖరీఫ్ | 135 | 2.0 | – | ఉల్లికోడు | మిక్కిలి సన్నబియ్యం. |
| శివ (డబ్ల్యుజియల్ 3943) | ఖరీఫ్ | 130–135 | 2.0 | – | ఉల్లికోడు, అగ్గితెగులు, పొడతెగులు కొంతవరకు | సన్నబియ్యం |
| వర్ష (ఆర్డిఆర్ 355) | రబీ | 125 | 2.0 | – | కాండం తొలుచు పురుగు, ఉల్లికోడు, ఆకు ముడత | సన్నబియ్యం |
| ఇందూర్సాంబ (ఆర్డిఆర్ 355) | ఖరీఫ్ | 120–125 | 2.5 | 1 | ఉల్లికోడు | మిక్కిలి సన్నబియ్యం. బియ్యం సాంబ మషూరిని పోలి వుంటుంది. |
| పార్థివ (యన్యల్ఆర్ 33892) | ఖరీఫ్ | 155 | 2.2 | – | అగ్గితెగులును తట్టుకొనును | సన్నబియ్యం, మొలగొలుకులు రకం. |
| శ్రీ కుర్మ (ఆర్జియల్ 2332) | ఖరీఫ్ | 150–155 | 2.1 | – | ఉల్లికోడు, అగ్గితెగులు, ముంపుకి తట్టుకొనును | సన్నబియ్యం |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|
| వరంగల్ సన్నాలు (డబ్ల్యు జియల్ 32100) | ఖరీఫ్ మరియు రబీ | 135 | 2.5 | – | | సన్నబియ్యం |
| పుష్యమి (యంటియు 1075) | ఖరీఫ్ మరియు రబీ | 135 | 2.5 | – | అగ్గితెగులు, సుడిదోమ | సన్నబియ్యం |
| నెల్లూరు మషూరి (యన్ఎల్ఆర్ 34449) | దాళ్వా | 125 | 3.2 | – | అగ్గితెగులును పూర్తిగా తట్టు కొంటుంది. | చేను మీద పడిపోదు. పొట్టి రకం. గింజ నాణ్యత కలిగి, సాంబ మషూరిని పోలి వుంటుంది. అగ్గితెగులు సమస్యగల దక్షిణ మండలానికి అనుకూలం. |
| అమర (యంటియు 1064) | సార్వా | 150 | 2.5 | 3 | దోమపోటు ఎండాకు తెగులు | చేను మీద పడిపోదు, గింజరాలదు. సన్న బియ్యం. కృష్ణా, గోదావరి మండలాలకు అనుకూలం. |
| రామప్ప (డబ్ల్యుజిఎల్ 23985) | సార్వా దాళ్వా | 125–130 | 2.5 | – | ఉల్లికోడు | చేను మీద పడిపోదు, గింజ నాణ్యత మధ్యస్థం. ఉల్లికోడు సమస్యగల ప్రాంతాలకి అనుకూలం. |
| తారామతి (ఆర్ఎన్ఆర్ 23064) | సార్వా దాళ్వా | 130–135 | 3.0 | – | ఉల్లికోడు, పొట్టకుళ్ళు | మంచి గింజ నాణ్యత కలిగి అన్నానికి బాగుంటుంది. చేను మీద పడిపోదు. చలిని కూడ తట్టుకుంటుంది. |
| శ్రీ సత్య (ఆర్ఎన్ఆర్ 1880) | సార్వా దాళ్వా | 110–120 | 2.0 | – | ఉల్లికోడు | ముతక రకం, వర్షాధార ప్రాంతాలకు అనుకూలం. చేను మీద పడిపోదు. |
| మానేర్‌సోన (జెజిఎల్ 3828) | సార్వా దాళ్వా | 130–135 140–145 | 2.5 | – | ఉల్లికోడు, టుంగ్రోవైరస్ | సన్నబియ్యం, ఆలస్యంగా నాట్లువేసే ఉత్తర తెలంగాణ ప్రాంతానికి అనుకూలం. |
| జగిత్యాల సాంబ (జెజిఎల్ 3844) | సార్వా దాళ్వా | 120–125 130–135 | 3.0 | – | ఉల్లికోడు | మంచిగింజ నాణ్యత కలిగి అన్నానికి బాగుంటుంది. చేను మీద పడిపోదు. చలిని తట్టుకుని ఉత్తర తెలంగాణ ప్రాంతానికి అనుకూలం |

**ఆరోగ్యవంతమైన నారు పెంచటానికి సూచనలు**

- నారుమడిని 10–12 రోజుల వ్యవధిలో 3 దఫాలు దమ్ముచేసి చదును చేయాలి. నీరు పెట్టటానికి, తీయటానికి వీలుగా కాలువలను ఏర్పాటు చేయాలి.
- 5 సెంట్ల నారుమడికి 2 కిలోల నత్రజని (1కిలో విత్తనం చల్లేముందు, మరో కిలో విత్తిన 12–14 రోజులకు), 1 కిలో భాస్వరం మరియు 1 కిలో పొటాష్ నిచ్చే ఎరువులను దుక్కిలో వేయాలి. చలి ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో భాస్వరం రెట్టింపు వేయాలి.
- మొలక కట్టిన విత్తనాన్ని సెంటుకు 5 కిలోల చొప్పున చల్లుకోవాలి.
- నారు, ఒక ఆకు పూర్తిగా పురివిచ్చుకునే వరకు ఆరు తడులు ఇచ్చి తర్వాత పలుచగా నీరు నిలకట్టాలి.
- జింకు లోపాన్ని గమనిస్తే లీటరు నీటికి 2గ్రా॥ జింకు సల్ఫేటు ద్రావణాన్ని పిచికారి చేయాలి. చలి ఎక్కువగా ఉండే దాళ్వా వరి సాగులో జింకులోప లక్షణాలు ప్రస్ఫుటంగా కనిపిస్తాయి.
- విత్తిన 10 రోజులకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు సెంటు నారుమడికి 160 గ్రా॥ చొప్పున వేయాలి లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేక క్లోరిపైరిఫాస్ 2.0 మి.లీ. లీటరు నీటికి కలిపి విత్తిన 10 రోజులకు మరియు 17 రోజులకు పిచికారి చేయాలి లేదా నారు తీయటానికి 7 రోజుల ముందు సెంటు నారుమడికి 160 గ్రా॥ కార్బోఫ్యూరాన్ గుళికలు తక్కువ నీటిలో వేయాలి.

**నాట్లకు అనుకూల సమయం**

| ప్రాంతం | ఖరీఫ్ (సార్వా) | రబీ (దాళ్వా) |
|---|---|---|
| క్రిష్ణా – గోదావరి మరియు తెలంగాణా | జూలై | డిసెంబరు |
| ఉత్తరకోస్తా | ఆగష్టు | నవంబరు |
| దక్షిణ మండలం | సెప్టెంబరు | నవంబరు |
| అత్యల్ప వర్షపాత మండలం | జూలై – ఆగష్టు | డిసెంబరు |

**నాట్లు వేయటానికి పొలాన్ని తయారుచేయుటం :** నాట్లు వేయటానికి 15 రోజుల ముందే పొలాన్ని దమ్ము చేయుట ప్రారంభించి 2–3 దఫాలుగా మురగ దమ్ము చేయాలి. పొలమంతా సమానంగా దమ్ము చెక్కతోగాని, అడ్డతోగాని చదును చేయాలి. రేగడి భూముల్లో నాట్లు వేయటానికి 2 రోజుల ముందుగానే దమ్ము పూర్తి చేసి, ఆ తర్వాతనే నాట్లు వేస్తే మంచిది.

**నాట్లు :** నారు తీసేటపుడు మొక్కలు లేతాకుపచ్చగా వుంటేనే మూన త్వరగా తిరుగుతుంది. నాలుగు నుండి ఆరు ఆకులున్న నారును ఉపయోగించాలి. ముదురు ఆకును నాటితే దిగుబడి తగ్గుతుంది. నాటుపైపైన నాటితే పిలకలు ఎక్కువగా తొడిగే అవకాశముంది. నాట్లువేసేటప్పుడు భూసారాన్ని అనుసరించి ఖరీఫ్‌లో చ॥మీ॥కు 33 మూనలు, రబీలో 44 మూనలు ఉండేలా చూడాలి. నాటిన తర్వాత ప్రతి రెండు మీటర్లకు 20 సెం.మీ. బాటలు తీయటం వలన పైరుకు గాలి, వెలుతురు బాగా సోకి చీడపీడల ఉధృతి కొంత వరకు అదుపుచేయవచ్చు. ఎరువులు, పురుగు మందులు, కలుపు మందులు వేయటానికి ఇంకా పైరు పరిస్థితిని గమనించటానికి ఈ బాటలు బాగా ఉపయోగపడతాయి. వరి రకాల కాలపరిమితిని బట్టి కుదుళ్ళ సంఖ్యను నిర్ధారించాలి.

### వరి రకాల కాల పరిమితిని బట్టి కుదుళ్ళ సంఖ్య

| కాలపరిమితి | నాటవలసిన దూరం | చ॥మీటరుకు ఉండవలసిన కుదుళ్ళు |
|---|---|---|
| దీర్ఘకాలిక రకాలు (150 రోజులపైన) | 20 × 15 సెం.మీ. | 33 |
| మధ్యకాలిక రకాలు (125-135 రోజులు) | 15 × 15 సెం.మీ | 44 |
| స్వల్పకాలిక రకాలు (110 - 120 రోజులు) | 15 × 10 సెం.మీ. | 66 |

భూసారం ఎక్కువ ఉన్న పొలాల్లో తక్కువ కుదుళ్ళు, భూసారం తక్కువగా ఉన్న పొలాల్లో ఎక్కువ కుదుళ్ళు ఉండేట్లు నాటాలి. ముదురు నారు నాటినపుడు కుదుళ్ళ సంఖ్యను పెంచి, కుదురుకు 4.5 మొక్కల చొప్పున నాటు వేయాలి. అలా ముదురు నారు నాటినపుడు నత్రజని ఎరువును సిఫార్సు కంటే 25% పెంచి మూడు దఫాలుగా గాక, రెండు దఫాలుగా అంటే 70 శాతం దమ్ములోను మిగతా 30 శాతం అంకురం దశలోనూ వాడాలి.

### సమగ్ర పోషక యాజమాన్యం

- భూసార పరిరక్షణకు, ఉత్పత్తి స్థబ్ధతను అధిగమించటానికి రసాయనిక ఎరువులతోపాటు సేంద్రీయ లేదా జీవన ఎరువులను వాడి, పైరుకు సమతుల్యంగా పోషక పదార్థాలను అందజేయాలి.
- పశువుల ఎరువు, కంపోస్టు, కోళ్ళ ఎరువువంటి సేంద్రియ ఎరువులను, రసాయనిక ఎరువులతో కలిపి వాడినట్లయితే 20-25 శాతం వరకు నత్రజనిని ఆదాచేయవచ్చు.
- వరి మాగాణుల్లో అపరాలు, జీలుగ, జనుము, పిల్లిపెసర లంటి పచ్చి రొట్ట పైరును పెంచి కలియదున్నటం ద్వారా భూసారం పెరగడమేకాక షుమారు 20-25 శాతం నత్రజని, భాస్వరం, పొటాష్‌లను కూడా ఆదా చేయవచ్చు.
- సజీవ ఎరువులైన నీలి పచ్చనాచు, అజోల్లా, అజోస్పైరిల్లమ్, ఫోస్ఫోబాక్టీరియా మొదలగు జీవన ఎరువులను వాడి నత్రజని, భాస్వర మోతాదులను 10-20% తగ్గించవచ్చు.
- నీలి ఆకుపచ్చ శైవలాలు - నాచు - వీటిని వరి పొలంలో వేస్తే ఎకరాకు 10 కిలోల నత్రజని పైరుకు అందుతుంది. నాచు నేలలో కలిసి సేంద్రీయ ఎరువుగా పనిచేస్తుంది. నాచును పొడిచేసి వరినాట్లు వేసిన 7-10 రోజుల మధ్య మడిలో పలచగా నీరు నిలువగట్టి ఎకరాకు 4 కిలోల నాచుపొడిని ఇసుకతో కలిపి మడి అంతా సమానంగా పడేటట్లు చల్లాలి.
- అజోల్లా : వరి పొలం దమ్ములో ఎకరాకు 50 కిలోల సింగిల్ సూపర్‌ఫాస్ఫేట్‌ను వేసి పలుచగా నీరు నిలువగట్టి 100-150 కిలోల అజోలా వేసి 2 నుంచి 3 వారాలు పెరగనిచ్చి నేలలో కలియదున్నాలి. ఎకరాకు 3 టన్నుల పచ్చిరొట్ట మరియు 12 కిలోల నత్రజనిని నేలకు చేరవేస్తుంది.
- అజటో బాక్టర్ : ఎకరాకు సరిపడే విత్తనానికి 200-400 గ్రాముల కల్చరును పట్టించాలి లేదా 1 కిలో కల్చరును 20 కిలోల పశువుల ఎరువుతో కలిపి ఎకరం నేలపై చల్లాలి. దీని వలన ఎకరాకు 8-16 కిలోల నత్రజని పైరుకు అందుతుంది.
- అజోస్పైరిల్లమ్ : దీన్నికూడా అజటో బాక్టర్ వలె వాడాలి.
- ఫాస్ఫోబాక్టీరియా : ఇది భాస్వరపు జీవన ఎరువు. భూమిలో లభ్యం కాని స్థితిలోని భాస్వరాన్ని లభ్యమయ్యేలా చేస్తుంది. ఎకరాకు సరిపడే విత్తనంతో 200-400 గ్రాముల కల్చర్‌ను పట్టించాలి. లేదా 1 కిలో కల్చరును 20 కిలోల పశువుల ఎరువుతో కలిపి ఎకరం నేలలో వేయాలి.

**జీవన ఎరువులు దొరికే స్థలాల వివరాలు**

సీనియర్ సైంటిస్ట్ (సాయిల్ సైన్స్), వ్యవసాయ పరిశోధనా స్థానం, అమరావతి - 522 020, గుంటూరు జిల్లా, ఫోన్ నెం. 08645-255344

ప్రిన్సిపల్ సైంటిస్ట్ (వాటర్ మేనేజ్‌మెంట్), వ్యవసాయ పరిశోధనా స్థానం, గరికపాడు - 521 175, కృష్ణాజిల్లా, ఫోన్ నెం. 08654-288245

డిప్యూటీ డైరెక్టర్, బాక్టీరియల్ కల్చర్ ప్రొడక్షన్ లాబొరేటరి, వ్యవసాయ పరిశోధనా సంస్థ, రాజేంద్రనగర్, హైద్రాబాద్- 500 030, ఫోన్ నెం. 040-24015200

- భూసారాన్ని బట్టి రసాయనిక ఎరువుల మోతాదు నిర్ణయించి నత్రజని, భాస్వరం, పొటాష్, జింకు నిచ్చే ఎరువులను సమతుల్యంగా వాడాలి. వివిధ ప్రాంతాలకు సిఫారసు చేసిన ఎరువుల మోతాదు వివరాలు పట్టికలో సూచింపబడ్డాయి.

**వివిధ వ్యవసాయ మండలాల్లో సిఫారసు చేసిన పోషకాల మోతాదు (కిలోలు / ఎకరాకు)**

| వ్యవసాయ వాతావరణ మండలం | ఖరీఫ్ | | | రబీ | | |
|---|---|---|---|---|---|---|
| | నత్రజని | భాస్వరం | పొటాష్ | నత్రజని | భాస్వరం | పొటాష్ |
| గోదావరి (గోదావరి డెల్టా) మండలం | 36 | 24 | 24 | 72 | 36 | 24 |
| కృష్ణా డెల్టా మరియు తేలిక భూములకు | 24-32 | 16 | 12-16 | | | |
| ఉత్తరకోస్తా | 32 | 24 | 16-20 | 48 | 24 | 20 |
| దక్షిణ మండలం | 32 | 24 | 16 | 48 | 24 | 16 |
| ఉత్తర తెలంగాణా | 40 | 20 | 16 | 48 | 24 | 16 |
| మధ్యతెలంగాణా | 40 | 20 | 16 | 48 | 24 | 16 |
| దక్షిణ తెలంగాణా | 40-48 | 24 | 16 | 48 | 24 | 16 |
| తక్కువ వర్షపాత మండలం | 64 | 32 | 32 | - | - | - |
| ఎత్తైన ప్రదేశాల మండలం | 32 | 24 | 20 | - | - | - |

పై పట్టికలో సిఫారసు చేసిన పోషకాల మోతాదు, రకాల కాలపరిమితి, నేల స్వభావం, భూసారం, ఋతువు, యాజమాన్య పద్ధతులను బట్టి మారుతుంది.

- నత్రజనిని కాంప్లెక్సు ఎరువుల రూపంలోగాని, యూరియా రూపంలో గాని వాడవచ్చు.
- నత్రజనిని మూడు సమభాగాలుగా చేసి, నాటుకు ముందు దమ్ములోను, దుబ్బుచేసే దశలోను, అంకురం దశలోను, బురదపదునులో మాత్రమే సమానంగా వెదజల్లి 36-48 గంటల తర్వాత పలుచగా నీరు పెట్టాలి.
- 50 కిలోల యూరియాకి 10 కిలోల వేపపిండి లేక 250 కిలోల తేమ కలిగిన మట్టిగాని కలిపి, 2 రోజులు నిల్వ ఉంచి వెదజల్లితే నత్రజని వినియోగం పెరుగుతుంది.

- మొత్తం భాస్వరం ఎరువును దమ్ములోనే వేయాలి.
- పొటాష్ ఎరువులను రేగడి నేలల్లో ఆఖరి దమ్ములో పూర్తిగా ఒకేసారి వేయాలి. చల్కా(తేలిక) భూముల్లో ఆఖరి దమ్ములో సగం, అంకురం ఏర్పడే దశలో మిగతా సగాన్ని వేయాలి.
- కాంప్లెక్సు ఎరువులను పైపాటుగా దుబ్బుచేసే సమయంలోగాని, అంకురం ఏర్పడే దశలోగాని వేయకూడదు. దమ్ములోనే వేయటం మంచిది.

**జింకులోప లక్షణాలు :** పై నుంచి 3 లేదా 4 ఆకుల్లో మధ్య ఈనె పాలి పోతుంది. నాటిన 2 నుంచి 4 లేదా 6 వారాల్లో ముదురాకు చివర్లలో, మధ్య ఈనెకు ఇరుప్రక్కల తుప్పు లేక ఇటుక రంగు మచ్చలు కనబడతాయి. ఆకులు చిన్నవిగా, పెళుసుగా ఉండి వంచగానే శబ్దం చేస్తూ విరిగిపోతాయి. మొక్కలు గిడసబారి దుబ్బు చేయవు. నత్రజని ఎరువులు వేసినప్పటికి పైరుపచ్చబడదు.

**సవరణ :** ఒకే వరి పంట పండించే భూముల్లో ప్రతి మూడు పైర్లకు ఒకసారి, రెండు పంటలు పండించేట్లయితే ప్రతి రబీ సీజన్‌లో, ఆఖరిదమ్ములో ఎకరాకు 20 కిలోల జింకు సల్ఫేటు వేయాలి లేదా పైరుపై జింకులోపం కన్పించగానే లీటరు నీటికి 2గ్రా. జింకు సల్ఫేటు చొప్పున కలిపి 5 రోజుల వ్యవధిలో 2,3 సార్లు పిచికారి చేయాలి.

గమనిక : భాస్వరం ఎరువుతో జింకు సల్ఫేటును కలిపి వేయరాదు. కనీసం 3 రోజుల వ్యవధి ఉండాలి. కలిపివేస్తే రసాయనిక చర్యవల్ల ఫలితం ఉండదు. **జింకు సల్ఫేటు ద్రావణంలో పురుగు/తెగుళ్ళ మందులను** కలుపరాదు.

**ఇనుములోప లక్షణాలు :** లేత చిగురాకులు తెల్లగామారి ఉధృతి ఎక్కువగా ఉన్నపుడు ఇటుకరంగు మచ్చలు వచ్చి ఆకులు నిర్జీవమవుతాయి. పిలకలు తగ్గి, ఎత్తు పెరగదు. వర్షాధార నారుమళ్ళలో, మెట్టవరిలో ఈ లోపం ఎక్కువగా కనిపిస్తుంది.

**సవరణ :** దంప నారుమళ్ళు పోస్తే ఈ సమస్యరాదు. లీటరు నీటికి 20 గ్రా॥ అన్నభేది, 2 గ్రా॥ నిమ్మ ఉప్పు కలిపి పిచికారి చేయాలి. పగటి ఉష్ణోగ్రత ఎక్కువగా ఉన్నపుడు తక్కువ గాఢత కల్గిన ద్రావణాన్ని (0.5 – 1.0 శాతం) వాడాలి.

**కలుపు యాజమాన్యం :** నారుమడిలో ఊద నిర్మూలనకు ఎకరా నారుమడికి బుటాక్లోర్ 1.5 లీటర్లు 200 లీటర్ల నీటిలో కలిపి, విత్తిన 7 లేక 8వ రోజున మడిలో నీటిని తీసివేసి పిచికారి చేయాలి లేదా విత్తిన 14,15 రోజులప్పుడు సైహాలోఫాప్ బ్యుటైల్ 10% 400 మి.లీ. 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.

మాగాణి వరిలో ఊద మొదలైన ఏక వార్షిక గడ్డిజాతి మొక్కలు ఉన్నప్పుడు బ్యుటాక్లోర్ 50% 1 నుండి 1.5 లీ. లేదా అనిలోపాస్ 30% 500 మి.లీ. లేదా ప్రిటిలాక్లోర్ 50% 500 మి.లీ.లలో ఏదో ఒకదానిని ఎకరాకు 25 కిలోల పొడి ఇసుకలో కలిపి, నాటిన 3 నుండి 5 రోజులలో పలుచగా నీరు పెట్టి సమానంగా వెదజల్లాలి. ఎకరాకు 35 నుండి 50గ్రా. ఆక్సాడయార్జిల్ 80% పొడి మందును 500 మి.లీ. నీటిలో కలిపి, ఆ ద్రావణాన్ని ఎకరాకు 20 కిలోల పొడి ఇసుకలో కలిపి నాటిన 3 నుండి 5 రోజుల్లో పలుచగా నీరు ఉంచి సమానంగా వెదజల్లాలి.

గడ్డి, తుంగ, వెడల్పాటి ఆకు మొక్కలు సమపాళ్ళలో ఉన్నప్పుడు ఎకరాకు 4 కిలోల బ్యుటాక్లోర్ 5% గుళికలు మరియు 4 కిలోల 2, 4-డి. ఇథైల్ ఎస్టర్ 4% గుళికలు, 20 కిలోల పొడి ఇసుకలో కలిపి నాటిన 3 నుండి 5 రోజుల్లో పలుచగా నీరు ఉంచి సమానంగా వెదజల్లాలి.

వరినాట్లు వేసిన 8-10 రోజుల తర్వాత కూడ పైరజోసల్ఫ్యురాన్ 5% WP ఎకరాకు 80 గ్రాములు లేదా 15 రోజుల తర్వాతకూడా ఇథాక్సి సల్ఫ్యురాన్ 15% WDG ఎకరాకు 50 గ్రా. చొ॥ 200 లీటర్ల నీటికి కలిపి, పొలంలో నీటిని తీసివేసి సమానంగా పిచికారి చేసి కలుపు నివారణ చేయవచ్చును.

నాటిన 25-30 రోజులప్పుడు పొలంలో వెడల్పాటి కలుపు మొక్కల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు ఎకరాకు 400గ్రా. 2,4-డి సోడియం సాల్ట్ 80% పొడి మందును 200 లీ. నీటిలో కలిపి పొలంలో నీటిని తీసివేసి కలుపుపై పడేటట్లు పిచికారి చేయాలి.

**నీటియాజమాన్యం :** నాట్లు వేసేటపుడు నీరు పలుచగా ఉండాలి. ఎండలు ఎక్కువగా ఉంటే ఊడ్చిన వెంటనే 5 సెం.మీ. వరకు నీరు నిలగట్టాలి. మూన తిరిగిన రోజు నుండి పైరు దుబ్బు చేయటం పూర్తి అయ్యేవరకు పొలంలో పలుచగా అంటే 2-3 సెం.మీ. నీరుండాలి. నీరు ఎక్కువగా ఉంటే పైరు బాగా దుబ్బు చేయదు. చిరుపొట్ట దశ నుండి గింజ గట్టి పడే వరకు 5 సెం.మీ. లోతు వరకు నీరుండాలి. కోతకు 10 రోజుల ముందుగా నీటిని నెమ్మదిగా తగ్గించి ఆరబెట్టాలి.

**వరికోత :** వెన్నులోని 80 శాతం గింజలు పక్వానికి వచ్చిన తర్వాత, కాండం పచ్చగా ఉన్నప్పుడే కోత కోయటం మంచిది. కోతకు పూత దశ నుండి షుమారు 28-32 రోజుల వ్యవధి తీసుకొంటుంది. ఈ దశలో గింజల్లో షుమారు 18-24 శాతం తేమ వుంటుంది.

**ముఖ్యగమనిక :** దాళ్వా / రబీ పంటగా కాటన్ దొరసన్నాలు (యమ్.టి.యు 1010) ఎంపిక చేసినచో, తప్పనిసరిగా 20-25 రోజుల నారుతోనే వరినాట్లు పూర్తి చేయాలి. ఆలస్యంగా 26-35 రోజుల నారుతో నాట్లు వేసినచో, నాటిన 20-25 రోజులకే తల్లి కర్ర (పిలకలు వేయకుండానే) పుష్పించి వెన్నులు చిన్నవిగా వచ్చి దిగుబడులు తగ్గుతాయి. అలాగే సకాలంలో అన్ని చర్యలు పాటించినను వరి కోత దశలో ఈ రకం పొలంలో గింజ రాలుట ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా గింజ కట్టే దశలో రాత్రిపూట చలి, మంచు ఎక్కువగా ఉండటం వలన ఇలా జరుగుతుంది. అందువలన వరి కోతకు ఒక వారం ముందుగానే చేను(నేల తడి) ఆరగట్టుట మరియు చేనుపై మంచు కూడా పూర్తిగా ఆరనిచ్చినచో వరి కోత సమయంలో గింజ రాలుట కొంత వరకు అరికట్టవచ్చు.

## నేనుగా దమ్ములో వెదజల్లి పండించటానికి పాటించవలసిన యాజమాన్య పద్ధతులు

- వివిధ ప్రాంతాల్లో నాటటానికి అనువైన వరివంగడాలే చాలా వరకు నేరుగా వెదజల్లి పండించటానికి కూడా అనుకూలం.
- కాండం గట్టిగా ఉండి, పడిపోని రకాలను ఎంపిక చేసుకోవాలి.
- పొలంలో మురుగు నీరు పోవడానికి బోదెలు ఏర్పాటు చేసుకోవాలి.
- పొలాన్ని 15 రోజుల ముందుగా దమ్ము చేసి తరువాత విత్తడానికి 4 రోజుల ముందు మరొకసారి దమ్ముచేసి సమానంగా చదునుచేసి, మట్టి పేరుకొన్న తర్వాత ప్రతి 2 మీ.లకు 20 సెం.మీ. కాలువలు చేయాలి.
- మొలకెత్తిన విత్తనాన్ని(ముక్కు బయటకు రాగానే) పొలంలో పలచటి నీటి పొర ఉంచి సమానంగా వెదజల్లాలి లేదా 8 సాళ్ళ పరికరంతో నీరుపూర్తిగా తీసివేసి కూడా విత్తవచ్చు.
- మొక్కలు మొదటి ఆకు పూర్తిగా పురి విచ్చుకొనే వరకు (సుమారు 7-10 రోజుల వరకు) పంటకు ఆరుతడులు అవసరం.
- నేరుగా విత్తి పండించే పొలాల్లో కలుపు బెడద ఎక్కువ. కలుపు నివారణకు ఎకరానికి బెంథియోకార్బ్ 1.25 లీ. గానీ, బుటాక్లోర్ + సేఫనర్ 1.25 లీ. గాని, అనిలోఫాస్ 0.5 లీ. గాని విత్తిన 8-10 రోజులలో, 25 కిలోల ఇసుకతో కలిపి పొలమంతా పలుచటి నీటిలో సమానంగా వెదజల్లాలి.
- మొలకెత్తిన 20-25 రోజులకు వెడల్పాకు కలుపు మొక్కలు ఎక్కువగా వస్తే, లీటరు నీటికి 2.0 గ్రా. ఫెర్నాక్సోన్ (2,4-డి సోడియం లవణం)ను కలిపి పొలంలో నీటిని తీసివేసి కలుపు మొక్కలపై పడునట్లు పిచికారి చేసి నివారించవచ్చు. కలుపు మొక్కలు చిన్నవిగా ఉన్నపుడే కలుపు నాశిని పిచికారి చేసి మంచి ఫలితాన్ని పొందవచ్చును.

- సిఫారసు చేసిన పూర్తి భాస్వరం మరియు సగం పొటాష్ ఎరువును ఆఖరు దమ్ములో వేసి కలియదున్నాలి. మిగిలిన సగం పొటాష్‌ను అంకురం దశలో వాడాలి.
- సిఫారసు చేసిన నత్రజనిని మూడు సమభాగాలుగా చేసి, విత్తిన 15 రోజులకు, 35 రోజులకు మరియు 60 రోజులకు నీరు పూర్తిగా తీసివేసి బురద పదునులో వేయాలి.

**వరిలో ఎలుకల నియంత్రణ**

- **యాజమాన్య పద్ధతులు :** వరదలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన తర్వాత, అసాధారణ ప్రత్యుత్పత్తి ద్వారా ఎలుకలు ఉధృతి గణనీయంగా పెరుగుతుంది గనుక ఎలుకల ఉనికిపై నిఘా ఉంచాలి. గట్ల సంఖ్యను మరియు పరిమాణాన్ని వీలయినంత వరకు తగ్గించడం ద్వారా వాటి నివాస స్థావరాలను తగ్గించవచ్చు.
- ఎలుకల బుట్టలను నారుమడి పోసిన దగ్గర నుండి దమ్ములు పూర్తి అయిన తర్వాత, నాట్లు వేసిన ఒక నెల వరకు మరియు కోతల తర్వాత ఎకరానికి 20 చొప్పున పెట్టినచో వలసవచ్చే మరియు పోయే ఎలుకలను సమర్థవంతంగా నివారించవచ్చును.
- **నివారణ చర్యలు :** ఎలుకల నివారణను ఉద్యమ రూపంలో సామూహికంగా పంట లేని సమయంలో చేపడితే వాటి సంఖ్యను చాలా వరకు తగ్గించవచ్చు. ఆ సమయంలో ఎలుకలకు కావలసిన ఆహారం తక్కువగా యున్నందున 'ఎర'ను తినటానికి అవకాశం ఎక్కువ. పంటకాలంలో విషపు ఎరలను చిరుపొట్ట దశ ఏర్పడే ముందే ఉపయోగించాలి.

i) **బ్రోమడయోలోన్ :** బ్రోమడయోలోన్ ఎరను వాడేటపుడు విషం కలువని ఎర ద్వారా ఎలుకలను మచ్చిక చేయనవసరం లేదు. ఈ ఎరను 10-15 గ్రా॥ (96 పాళ్ళు నూకలు, 2 పాళ్ళు నూనె, 2 పాళ్ళు మందు) పొట్లాలుగా కట్టి కన్నంలో ఒకటి చొప్పున పెట్టాలి. ఎలుకలు బ్రతికి యున్న కన్నాలలో పదిరోజుల వ్యవధితో పైరు చిరుపొట్టదశకొచ్చే వరకు రెండుమూడు సార్లు వాడవచ్చు.

**ఎర స్థావరాలు :** బ్రోమడయోలోన్ ఎరను ఎరస్థావరాలలో ఉంచి వాడడం ద్వారా మంచి ఫలితాలు ఆశించవచ్చు. ఎకరాకు 5-6 పి.వి.సి. పైపు ఎరస్థావరాలను (3 అం॥ వ్యాసం, 1 1/2 అడుగు పొడవు) పొలానికి నాలుగు మూలల గట్లపై అమర్చుకోవాలి. వీటిలో బ్రోమడయోలోన్ ఎరమందు 30 గ్రా॥ చొప్పున వేసి, వారానికి రెండుసార్లు తాజాగా తయారు చేసిన ఎర మందును మార్చుకోవాలి. ఈ పద్ధతిని వరి నాట్లు వేసిన దగ్గర నుండి చిరుపొట్టదశ వరకు అవలంబించాలి. ఇటువంటి ఎరస్థావరాల్లో ఉంచిన విషపు ఎర ఎండ, వానలకు పాడవకుండా ఉండటమే కాకుండా పెంపుడు జంతువులకు, పక్షులకు అందుబాటు కాదు కావున వాటికి ఏ విధమైన హాని జరగదు. ఈ ఎరస్థావరాలను అమర్చి ముందుగా నాటిన వరినారు మళ్ళనుకూడా ఎలుకల బారి నుండి సమర్థవంతంగా కాపాడుకోవచ్చును.

ii) **జింకు ఫాస్ఫైడ్ ఎర :** ఎలుకల ఉధృతి మరి ఎక్కువగా ఉన్నప్పుడు పంట కాలంలో ఒక్కసారి మాత్రమే జింకు ఫాస్ఫైడ్ ఎరను వాడాలి. దీనికై ముందుగా విషం లేని ఎరను 20గ్రా. (98 పాళ్ళు నూకలు, 2 పాళ్ళు నూనె) పొట్లాలుగా కట్టి కన్నానికి ఒకటి చొప్పున పెట్టి రెండు రోజులు ఎలుకలను మచ్చిక చేసుకోవాలి. మూడవ రోజు జింకు ఫాస్ఫైడ్ ఎరను 10గ్రా॥ (96 పాళ్ళు నూకలు, 2 పాళ్ళు నూనె, 2 పాళ్ళ మందు) పొట్లాలు కట్టి కన్నంలో ఒకటి చొప్పున వేయాలి.

iii) **బర్రోఫ్యూమిగేటర్ :** పంట ఏ దశలోనైనా ఎలుక కన్నాలలో పొగను "బర్రో ఫ్యూమిగేటర్"ద్వారా వదిలి సులువుగా చంపవచ్చు. పొగను వదిలేటప్పుడు కన్నం చుట్టూ ఉన్న పగుళ్ళను మట్టితో మూసివేసి, పొగను కనీసం మూడు నిమిషాలు వదలాలి. ఎలుకలు రసాయనిక ఎరలను స్వీకరించని సమయాల్లో కూడా దీని ద్వారా మంచి

ఫలితాలను పొందవచ్చును. పంట ఈనిక దశలో పొగబారించడం ద్వారా ఒకే కన్నంలో వివిధ దశలలో వున్న ఎలుకలను, చూడు ఎలుకలను నిర్మూలించి తదుపరి సీజన్‌లో వాటి ఉధృతిని తగ్గించవచ్చును.

**సమగ్ర సస్యరక్షణ**

**పురుగులు / తెగుళ్ళకు**

- నిరోధక శక్తి గల రకాలను (పట్టిక 4) ఎంచుకోవాలి.
- విత్తనశుద్ధి తప్పక పాటించాలి.
- నారుమడిలో సస్యరక్షణ తప్పక చేయాలి.
- నారు కొనలను త్రుంచి వేయాలి.
- 2 మీ.కు 20 సెం.మీ. బాటలు తీయాలి.
- లింగాకర్షక బుట్లలతో మొగిపురుగు ఉధృతిని గమనించాలి.
- హాని చేయు పురుగులు - మిత్రపురుగులు నిష్పత్తి(2:1) ఉన్నప్పుడు సస్యరక్షణ చర్యలను వాయిదా వేయవచ్చును.
- నీటి యాజమాన్యం తప్పక పాటించాలి.
- దుబ్బులను నేల మట్టానికి కోసి లోతు దుక్కిచేయాలి.
- ట్రైకోగ్రామా పరాన్నజీవులను ఎకరాకు 20,000 చొ॥న నాటిన 30-45 రోజులలో 3దఫాలుగా పొలంలో వదలాలి.
- పొలం గట్లపై ఉండే గడ్డి / కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు తీసి శుభ్రం చేయాలి.
- మురుగునీరు బయటకు తీయడం ద్వారా తెగుళ్ళ / పురుగుల అభివృద్ధిని అదుపులో ఉంచవచ్చు.
- నత్రజనిఎరువును సిఫారసుకు మించి వేయవద్దు.
- తప్పనిసరి పరిస్థితుల్లో క్రిమిసంహారక/ శిలీంద్రనాశినులను పిచికారి చేయాలి.
- పిచికారికి నాప్‌శాక్/పవర్‌స్ప్రేయర్‌లను ఉపయోగించాలి.

**పట్టిక 5 : పురుగుల ఉధృతస్థాయి మరియు నివారణ చర్యలు**

| వరుస సంఖ్య | పురుగు | పురుగు ఆశించిన గుర్తులు | నిర్ణీత తీవ్రత స్థాయి | నివారణ |
|---|---|---|---|---|
| **(1)** | **(2)** | **(3)** | **(4)** | **(5)** |
| 1. | ఉల్లికోడు | నారుమడి దశనుండి పిలకదశ వరకు నష్టపరుస్తుంది. అంకురం ఉల్లికాడ వలె పొడుగాటి గొట్టంగా మారి బయటకు వస్తుంది. కంకి వెయ్యదు. | నారుమడిలో: చ।। మీ.కు 1 ఉల్లికోడు సోకిన పిలక<br>పిలక దశలో : 5 శాతం ఉల్లి గొట్టాలు లేక దుబ్బుకి 1 కోడు సోకిన పిలక | తట్టుకునే వంగడాల సాగు. ఒక సెంటు నారుమడిలో 160గ్రా।।ల కార్బోఫ్యురాన్ లేక 50 గ్రా।। ఫోరేట్ గుళికలు విత్తనం మొలకెత్తిన 10 నుండి 15 రోజుల లోపల వేయాలి.<br>నాటిన 10 నుంచి 15 రోజులకు – ఎకరాకు కార్బోఫ్యురాన్ 10 కిలోలు లేక ఫోరేట్ 5 కిలోల గుళికలు వాడాలి. |
| 2. | కాండం తొలిచే పురుగు | నారుమడి నుండి ఈనిక దశ వరకు ఆశిస్తుంది.<br>పిలక దశలో – మొవ్వ చనిపోతుంది<br>ఈనిక దశలో – తెల్ల కంకులు వస్తాయి | నారుమడి: చ।।మీ. కు 1 తల్లి పురుగు లేదా గ్రుడ్ల సముదాయం<br>పిలకదశ : 5 శాతం చచ్చిన మొవ్వులు లేక 1 చ।।మీ.కు ఒక తల్లి పురుగు లేక గ్రుడ్ల సముదాయం. | క్లోరిఫైరిఫాస్ 2.5 మి।।లీ లేక ఫాస్ఫామిడాన్ 40 శాతం 2 మి।।లీ లేక ఎసిఫేట్ 1.5గ్రా।।లు లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2.0గ్రా. క్లోరోట్రనిలిప్రోల్ 20 యస్.సి. 0.4 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి లేక చిరుపొట్ట దశలో కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి ఎకరాకు 8 కిలోలు లేదా కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరాకు 10 కిలోలు వాడాలి. |
| 3. | ఆకుముడత/నాము/ తెల్ల తెగులు | గొంగళి పురుగు ఆకు ముడతలో వుండి పత్రహరితాన్ని గోకి తినివేయటం వలన ఆకులు తెల్లబడతాయి. పోటాకు దశలో నష్టం ఎక్కువ. | దుబ్బుకి 1 లార్వా లేక 2 పురుగులు సోకిన ఆకులు | పిలకదశలో తాడుతో చేనుకు అడ్డంగా 2–3 సార్లు లాగితే పురుగులు క్రిందపడి పోతాయి. క్లోరిపైరిఫాస్ 2.5 మి।।లీ లేక ఎసిఫేట్ 1.5గ్రా. లేక కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2గ్రా।। లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి లేక కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు ఎకరాకు 8 కిలోలు వేయాలి. |

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| 4. | హిస్పా(తాటాకు తెగులు) | హిస్పా నారుమడిలో కూడ ఆశించవచ్చు. తల్లి: పెంకు పురుగుల శరీరంపై ముళ్ళు కలిగి నల్లగా వుంటాయి. పిల్ల పురుగులు, ఆకు పొరల్లో వుంటాయి.<br>పిల్ల పెద్ద పురుగులు ఆకులోని పత్రహరితాన్ని గోకి తిని వేయటం వలన తెల్లటి మచ్చలు, చారలు ఏర్పడి ఆకులు ఎండిపోతాయి. | దుబ్బుకు : 2 పెంకు పురుగులు/ 2 పురుగు ఆశించిన ఆకులు | ఆకుకొనలను తుంచి నాటాలి. ప్రొఫెనో ఫాస్ 2 మి॥లీ లేక మోనోక్రోటోఫాస్ 1.6 మి॥లీ లేక క్లోరిపైరిఫాస్ 2.5 మి॥లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. |
| 5. | వరి ఈగ | పిల్ల పురుగులు ఆశించిన ఆకులపై చిన్న రంధ్రాలు ఏర్పడతాయి. పురుగు ఆశించిన దగ్గర ఆకు తెల్లబడి గాలికి విరిగిపోవచ్చు. నాటిన 40 రోజుల లోపల మాత్రమే ఆశిస్తుంది. | – | తాటాకు తెగులుకి సిఫారసు చేసిన మందులు వాడి నివారించవచ్చు. |
| 6. | సుడిదోమ | గోధుమ వర్ణపు/తెల్లమచ్చ దోమలు దుబ్బుల అడుగున నీటి మట్టంపై వుండి దుబ్బుల నుండి రసాన్ని పీలుస్తాయి. పైరు సుడులు సుడులుగా ఎండిపోతుంది. | పిల్లదశలో : దుబ్బుకి 10 పురుగులు<br>ఈనిక దశలో: దుబ్బుకి 20 నుంచి 25 పురుగులు | తట్టుకునే రకాలు సాగు చేయాలి. పొలాన్ని అడపా దడపా ఆరబెట్టాలి. ప్రతి రెండు మీ॥లకి 20 సెం.మీల బాటలు వదలాలి. ఇతోఫెన్‌ప్రాక్స్ 2.0 మి॥లీ లేక ఎసిఫేట్ 1.5 గ్రా. లేక బిపియంసి 2 మి॥లీ ఇమిడాక్లోప్రిడ్ + ఎథిప్రోల్ 80 డబ్లు జి 0.25 గ్రా. లేక మోనో క్రోటోఫాస్ 2.2 మి॥లీ లేదా పెమెట్రోజఫ్ 50 శాతం 0.5 గ్రా. లీటరు నీటికి కలిపి వాడాలి. |

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| 7. | పచ్చదీపపు పురుగులు | పెద్ద, పిల్ల పురుగులు ఆకుల నుండి రసం పీలుస్తాయి. క్రమేపి ఆకులు పసుపు రంగుకి మారుతాయి. టుంగ్రోవైరస్‌ను వ్యాప్తి చేస్తాయి. పురుగులు ముదురు ఆకుపచ్చ రంగులో వుండి ముందు రెక్కల మీద నల్లటి మచ్చలు ఉంటాయి. | నారుమడి దశ : చ॥మీకి 1 లేక 2 పురుగులు<br>పిలక దశ : దుబ్బుకి 10 పురుగులు<br>ఈనిక దశ : దుబ్బుకి 20 పురుగులు<br>టుంగ్రోవైరస్:దుబ్బుకి ఒక పురుగు ఆశించే ప్రాంతాలు | దోమకు తెలిపిన నివారణ చర్యలు చేపట్టాలి. |
| 8. | రెల్లరాల్చు పురుగు | గొంగళి పురుగులు గింజ గట్టిపడే దశలో వెన్నులు కొరికి నష్టాన్ని కలుగజేస్తాయి. రాత్రి పూట మాత్రమే పంటకు హాని చేస్తాయి. | ఈనిక దశ : చ॥మీ.కి 4 నుంచి 5 పురుగులు | పొలానిక ముందుగా నీరుపెట్టి క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లేక ఎండో సల్ఫాన్ 2.0 మి.లీ.లను డైక్లోర్‌వాస్ 1.0 మి.లీ.తో ఒక లీటరు నీటికి చొ॥న కలిపి సాయంత్రం వేళల్లో పిచికారి చేయాలి. |
| 9. | ఆకునల్లి | పిల్ల, పెద్దనల్లి పురుగులు ఆకులను ఆశించి రసాన్ని పీల్చి వేయటం వలన ఆకులు పాలి పోయి పైరు ఎండిపోయినట్లు కనపడుతుంది. | – | నీటిలో కరిగే గంధకపు పొడి 50 శాతం 3గ్రా॥లు లేక డైకోఫాల్ 5 మి॥లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. |
| 10. | కంకిపల్లి(నల్లకంకి) | ఇవి కంటికి కనబడని సూక్ష్మ సాలీడు వర్గానికి చెందిన పురుగులు. ఇవి ఆశించిన ఆకులపై పసుపు వర్ణపు చారలు ఏర్పడి క్రమేపి ఆకు తొడిమెల లోపల, ఆకు ఈనెల్లో వృద్ధి చెందుతాయి. ఆకు అడుగు భాగాన ఈనెలపై మరియుఆకు తొడిమెలపై నల్లటి మచ్చలు ఏర్పడతాయి. గింజలపై నల్లటి మచ్చలు ఏర్పడి పాలు పోసుకోక తాలు గింజలుగా అవుతాయి. బెట్ట పరిస్థితుల్లో పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. | – | పురుగు నష్ట లక్షణాలు గుర్తించిన వెంటనే 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి. ప్రొఫెనోఫాస్ 2 మి.లీ లేక డైకోఫాల్ 5 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. |

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| 11. | త్రిప్స్ లేక తామర పురుగులు | పిల్ల, పెద్ద పురుగులు ఆకుల నుండి రసాన్ని పీల్చడం వలన ఆకుల అంచులు పైకి చుట్టుకుంటాయి. వర్షాభావ పరిస్థితుల్లో ఇవి ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి. | – | మోనోక్రోటోఫాస్ 1.6 మి॥లీ లేదా ఫిప్రోనిల్ 2.0 మి॥లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. |
| 12. | పిండినల్లి (మట్ట సుడి) | తెల్లటి మైనం లాంటి పూతతో కప్పబడిన సన్నని పురుగులు. ఆకు ఒరలలో నుండి రసాన్ని పీల్చటం వలన ఆకులు పాలి పోతాయి. మొక్కలు గిడసబారతాయి. వెన్నులు ఏర్పడవు. | – | మిథైల్–ఒ–డెమటాన్ 2 మి॥లీ. లేక మిథైల్ పారాథియాన్ 2.0 మి॥లీ.లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. |
| 13. | వరి కంపునల్లి | పిల్ల, పెద్ద పురుగులు గింజ పాలుపోసుకొనే దశలో రసాన్ని పీల్చడం వల్ల గింజలు తాలైపోతాయి. ఆశించిన పొలం నుండి చెడు వాసన వస్తుంది. తెలంగాణా, చిత్తూరు జిల్లాల్లో ఉధృతి ఎక్కువ. | దుబ్బుకి 1 లేక 2 పురుగులు | డైక్లోర్‌వాస్ 1.0 మి.లీ.ను ఎండోసల్ఫాన్ 2 మి॥లీ లేక క్లోరిఫైరిఫాస్ 2 మి.లీ. లేక మలాథియాన్ 2 మి.లీ. లతో లీటరు నీటికి చొప్పున కలిపి సాయంత్రం, గింజపాలుపోసుకొనే దశలో పిచికారి చేయాలి. పిచికారి పొలం అంచు నుండి చుట్టూ తిరుగుతూ మధ్యకు చేయాలి. |

**పట్టిక 6 : తెగుళ్ళ అభివృద్ధికి అనుకూల పరిస్థితులు – నివారణ చర్యలు**

| వరుస సంఖ్య | తెగులు | తెగులు ఆశించినపుడు కనబడే లక్షణాలు | నిర్ణీత తీవ్రతస్థాయి | అభివృద్ధికి అనుకూల పరిస్థితులు | నివారణ |
|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
| 1. | అగ్గితెగులు లేక మెడ విరుపు తెగులు | ఆకులపై ముదురు గోధుమ రంగు అంచుతో మధ్యలో బూడిదరంగు గల నూలుకండె ఆకారపు మచ్చలు. ఆకులు ఎండిపోయి తగులబడినట్లు కనిపిస్తాయి. వెన్నుల మెడభాగంలో ఈ తెగులు ఆశించటంవలన వెన్నులు విరిగి పోతాయి. | 5 శాతం ఆకులు | ఒక వారం రోజులపాటు రాత్రి ఉష్ణోగ్రత $18^0$–$22^0$ సెల్సియస్, గాలిలో తేమ 90 శాతంతో, మంచు (లేదా) వర్షపు జల్లులు. నవంబరు– ఫిబ్రవరి మాసాల్లో ఈ పరిస్థితులు ఉంటాయి. నత్రజని ఎక్కువైనప్పుడు తెగులు త్వరగా అభివృద్ధి చెంది ఎక్కువ నష్టం కలుగజేస్తుంది. | తట్టుకొను శక్తిగల రకాల సాగుకిలో విత్తనానికి 3 గ్రా. కార్బండైజిమ్‌ని కలిపి విత్తనశుద్ధి చేయాలి. ట్రైసైక్లోజోల్ 75 శాతం 0.6 గ్రా. లేదా ఐసోప్రోథయోలేన్ 1.5 మి.లీ. (లేక) కాసుగా మైసిన్ 3 ఎల్ 2.5 మి.లీ./లీటరు నీటికి కలిపి పైరుపై పిచికారి చేయాలి. చేనులోను, గట్లపైన కలుపు నివారించాలి. |
| 2. | పొడతెగులు లేక మాగుడుతెగులు | దుబ్బుచేసే దశనుండి కాండం/మట్ట/ ఆకులపై మచ్చలు పెద్దవై పాముపొడ మచ్చలుగా ఏర్పడుతుంది. మొక్కలు/ పైరు పూర్తిగా ఎండి పోతుంది. | 10 శాతం పిలకలు | ఉష్ణోగ్రత $28^0$–$32^0$ సెల్సియస్, గాలిలో తేమ 90 శాతం, మబ్బులతో కూడిన వర్షం, చెట్లనీడకు, పైరు చేనుపై పడిపోయి నపుడు, నత్రజని ఎరువులు ఎక్కువైనపుడు తెగులు త్వరగా అభివృద్ధి చెంది ఎక్కువ నష్టం కలుగజేస్తుంది. | విత్తనశుద్ధి, సిఫారసు చేసిన నత్రజనిని 3–4 సార్లు వేయాలి. గట్లపైన, చేనులో కలుపు లేకుండా చూడాలి. హెక్సా కొనజోల్ 2 మి.లీ. లేక వాలిడా మైసిన్ 2 మి.లీ. లేక ప్రోపికోనజోల్ 1 మి.లీ. లీటరు నీటికి కలిపి 15 రోజుల కొకసారి రెండు పర్యాయాలు మందు ద్రావణాన్ని పిచికారి చేయాలి. |
| 3. | ఆకుఎండు తెగులు | బాక్టీరియా వల్ల వస్తుంది. ఆకు అంచుల నుండి పసుపు రంగు నీటి డాగు మచ్చలుగా ఏర్పడి ఆకులు పై నుండి క్రిందికి ఎండిపోవును. | 5 శాతం ఆశించిన మొక్కలు | ఉష్ణోగ్రత $30^0$ సెల్సియస్, గాలిలో ఎక్కువ తేమ, మంచు లేదా వర్షం ఉన్నప్పుడు, గాలి, వర్షంగాని లేక గాలివాన వచ్చినచో అభివృద్ధి చెంది వ్యాపిస్తుంది. నీటి ద్వారా ఇతర చేలకు వ్యాపిస్తుంది. | తట్టుకొనుశక్తి గల రకాల సాగు. ఆరోగ్య వంతమైన పంట నుండి విత్తనాన్ని సేకరించాలి. నత్రజని యాజమాన్యం (3–4 సార్లు వేయడం) తప్పక చేయాలి. తెగులు 5 శాతం కంటె ఎక్కువైతే నత్రజని వేయడం తాత్కాలికంగా నిలుపు చేయాలి. ప్రస్తుతానికి నివారణకు మందులు లేవు. |

| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
|---|---|---|---|---|---|
| 4. | కాండంకుళ్ళు తెగులు | కాండములోపల కణుపుల మధ్య భాగ మంతా నల్లగా మారుతుంది. ఆకులు పసుపురంగుకు మారి పిలకలు చనిపోతుంటాయి. పాలు పోసుకునే దశలో కాండం కుళ్ళిన ప్రదేశం దగ్గర, పిలకలు వాలిపోయి ఎండిపోతాయి. క్రమంగా దుబ్బు అంతా ఎండిపోతుంది. | – | పొలంలో ఈ తెగులు, వ్యాధి సోకిన మొక్కల భాగాల నుండి, విత్తనం ద్వారా వ్యాపిస్తుంది. తర్వాత నీటి ద్వారా మిగిలిన పొలాలకు విస్తరిస్తుంది. | తెగులు సోకిన పొలంలో పరిశుభ్రత పాటించాలి. మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడాలి. విత్తనశుద్ధి చేయాలి. ప్రారంభ దశలో తెగులు లక్షణాలను గుర్తించి వాలిడామైసిన్ (2 మి.లీ.) లేదా హెక్సాకొనాజోల్ (2 మి.లీ.) లేదా కార్బండైజిమ్ (1 గ్రా.) లేదా బెనోమిల్ (1 గ్రా.) లీటరు నీటికి కలిపిన ద్రావణాన్ని 15 రోజుల కొకసారి 2 సార్లు పిలకలు క్రింద వరకు తడిచేలా పిచికారి చేయాలి. |
| 5. | టుంగ్రోవైరస్ | ఈ వైరస్ పచ్చదీపపు పురుగులవలన వ్యాపిస్తుంది. వైరస్ సోకిన మొక్కలు కురచగా, ఎదగక, పిలకలు తగ్గిపోతాయి, ఆకులు చివరల నుండి లేత ఆకుపచ్చ లేక నారింజ రంగులోకి మారుతాయి. ముదురు ఆకులమీద తప్పుమచ్చలు గమనించవచ్చును. వైరస్ ఆశించిన మొక్కలనుండి వెన్నులు రావు. వచ్చినా చిన్నవిగా, గింజలు గట్టిపడక తాలుగా మారతాయి. | – | వైరస్ ఆశించిన ప్రాంతాల్లో పచ్చ దీపపు పురుగులు అభివృద్ధి ఎక్కువైనపుడు | ఈ వైరస్ ఆశించిన మొక్కలను గుర్తించిన వెంటనే తీసి నాశనం చేయాలి. పచ్చదీపపు పురుగుల నివారణ చర్యలు చేపట్టాలి. |
| 6. | పొట్టకుళ్ళు తెగులు | పోటాకు తొడిమలపై నల్లటి లేదా ముదురు గోధుమ రంగు/చాక్‌లేట్ రంగు మచ్చలు ఏర్పడి వెన్నులు పొట్టలో కుళ్ళిపోతాయి. వెన్ను పాక్షికంగా మాత్రమే బయటకు వస్తుంది. వెన్నులో తాలు గింజలు ఏర్పడతాయి. గింజలు రంగు మారుతాయి. | – | రాత్రి ఉష్ణోగ్రత $20^0$ సెల్సియస్ కంటె తక్కువ, మంచుపడటం, వాతావరణం చల్లగా ఉండటం, గాలిలో తేమ ఎక్కువగా ఉంటే ఈ తెగులు అభివృద్ధి ఎక్కువ. | పొట్టదశలో ఒకసారి, 7 రోజుల తరువాత రెండవసారి కార్బండైజిమ్ 50 శాతం మందు లీటరు నీటికి 1 గ్రా. చొ॥న కలిపి పిచికారి చేయాలి. |
| 7. | మానిపండు తెగులు | పూతదశలో వస్తుంది. అండాశయం శిలీంధ్రం వల్ల ఆకుపచ్చరంగు ముద్దగా అభివృద్ధి చెంది, పసుపురంగులోకి మారి చివరకు నల్లబడి పోతుంది. | – | పూతదశలో గాలిలో ఎక్కువ తేమ శాతం ఉన్న, మంచు లేదా మబ్బులతో జల్లులు. | ప్రొపికొనజోల్ 1 మి.లీ. లేదా కార్బండైజిమ్ 1 గ్రా. లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 2.5 గ్రా. లీటరు నీటికి కలిపి వెన్నులు పైకి వచ్చు దశలో ఒకసారి, వారం రోజుల తరువాత రెండవసారి పిచికారి చేయాలి. |

# రైతు స్థాయిలో వరి విత్తనోత్పత్తి

వరి మరియు ఇతర ఏదేని పంట దిగుబడులను పెంచేందుకు ధృవీకరింపబడిన, నాణ్యత గల్గిన, మంచి విత్తనాన్ని వాడాలి. మంచి విత్తనం అనగానే శుభ్రత, నాణ్యతతో పాటు బాగా మొలకెత్తే స్వభావం (80%) గల్గి ఆరోగ్యవంతంగా పెరిగి మంచి దిగుబడి నివ్వాలి. తక్కువ పరిమాణంలో నాణ్యమైన విత్తనాన్ని ప్రతి రైతు తనకు తానే తయారుచేసుకొంటే తక్కువ ఖర్చుతో మంచి రాబడి పొందగలరు. విత్తనోత్పత్తిలో ప్రధానంగా బ్రీడరు విత్తనం(జన్యుస్వచ్ఛత నూరు శాతంగా ఉండి శాస్త్రవేత్తల పర్యవేక్షణలో పరిశోధనా స్థానాల్లో ఉత్పత్తి చేయబడుతుంది). ఫౌండేషన్ విత్తనం(బ్రీడరు విత్తనం నుండి ఉత్పత్తి చేయబడుతుంది). ధృవీకరింపబడ్డ విత్తనం(సర్టిఫైడ్ సీడ్), (ఫౌండేషన్ విత్తనం నుండి ఉత్పత్తి చేయబడుతుంది) అనే మూడు తరగతులు ఉంటాయి.

వరి స్వపరాగ సంపర్కంతో వృద్ధి చెందే పంట గనుక సులభంగా నాణ్యమైన విత్తనాన్ని ఉత్పత్తి చేయవచ్చు. వరి వంగడాలు కొంత కాలం సాగుచేసిన తర్వాత ముఖ్యంగా ఇతర రకాలతో కల్తీ జరగటం వలన, పైరుపై తెగుళ్ళ ప్రభావం వలనా మరియు కొద్ది మేర పరపరాగ సంపర్కం వలన విత్తనం యొక్క స్వచ్ఛత, నాణ్యత దెబ్బతిని దిగుబడి శక్తిలో మార్పువచ్చి, ఆశించిన మేరకు దిగుబడి రాదు. ఈ మార్పులకు వాతావరణ ప్రభావం, స్వల్ప జన్యు మార్పులు కూడా దోహదం చేస్తాయి. మంచి నాణ్యత కొరకు, జన్యు/ బాహ్య శుభ్రతకై తగు జాగ్రత్తలు పాటించి రైతులు స్వయంగా గాని/గ్రామ స్థాయిలో గాని ఉత్పత్తి చేసి ఖర్చు తగ్గించుకోవడమేగాక అధిక దిగుబడి పొందవచ్చు. ప్రదానముగా గ్రామస్థాయిలో ఉత్పత్తి చేసిన యడల అనేకయ లాభములు కలవు. గ్రామస్థాయిలో ఉత్పత్తి చేసేటప్పుడు సాధ్యమయినంత వరకు ఒక వరి రకమును ఉత్పత్తి చేయుట, సామూహికముగా చేయుట, ఒకే ప్రదేశములో చేయుట వలన మంచి ఫలితాలు వస్తాయి.

**మంచి విత్తనోత్పత్తికి సూచనలు :** విత్తనోత్పత్తి కొరకు నాట్లను దూరదూరముగా వేసుకొనుట, సమతుల్యమయిన నేలలో ముందు సంవత్సరము వరి వేయని లేదా అదే రకము వరి వేసిన భూములు ఎంచుకొనుట అనే విషయాలను ప్రధానముగా గమనించాలి. పరపరాగ సంపర్కం ద్వారా కల్తీలు లేకుండా యుండటానికి వివిధ వరి రకాలను, దూరదూరంగా పండించాలి. కల్తీ మొక్కలను పైరు దుబ్బ చేసే సమయం, పూత, గింజ గట్టిపడే దశల్లో ఏరి తీసివేయాలి. పొలంలో గట్టు ప్రక్కలగాక చుట్టూ ఐదు మీటర్ల విస్తీర్ణం మేరకు వదిలి లోపలి పొలం నుండి విత్తనాన్ని సేకరించాలి. ఒక కల్తీ మొక్కను వదిలివేస్తే షుమారు వెయ్యి గింజలు రాబోయే పైరులో కేళీలుగా తయారవుతాయి.

సమతుల్యంగా ఎరువులు వాడటం వలన పోషక విలువలతో పాటు గింజ నాణ్యతను పెంపొందించవచ్చు. నత్రజని ఎరువులను ఈనిక దశ ముందే వాడాలి. తర్వాత వాడితే ధాన్యంలో విరుగుళ్ళ శాతం పెరుగుతుంది. వరి పంట అంకురం దశ నుండి పక్వదశ వరకు నీటి ఎద్దడి ఉండరాదు. లేకుంటే తాలు గింజలు, విరుగుళ్ళు ఏర్పడతాయి. గింజ గట్టిపడే సమయంలో అనగా కోతకు 7-10 రోజులు ముందుగానే నీటిని తీసివేయాలి.

పైరు కోసినప్పటి నుంచి ఇతర విత్తనాలతో కలవకుండా తగు జాగ్రత్త వహించాలి. వెన్నులో 75శాతం గింజలు పండినపుడు కోత కోయాలి. పక్వానికి రాకముందే కోస్తే విత్తనం మొలకెత్తే స్వభావం దెబ్బతింటుంది. పనలను 2-3 రోజులు ఆరబెట్టాలి. ఓదెలను త్రిప్పికూడా ఆరబెట్టవచ్చు. నూర్పిడి చేసిన తర్వాత ధాన్యంలో తప్ప, తాలు గింజలు ఇతర పదార్ధాలేవీ లేకుండా చూడాలి. ముఖ్యంగా నూర్పిడి చేసిన తరువాత మరియు ఎగరబోత సమయంలో వేరే వరి విత్తనములతో కలియకుండా జాగ్రత్త పాటించవలెను.

శుభ్రపరచిన విత్తనాన్ని ఎండలో ఆరబెట్టాలి. డ్రైయర్లు వాడకలోనికి వచ్చేంత వరకు విత్తనాన్ని ఆరుబయట 9-11 గంటల మధ్య 5-6 రోజులు ఆరబెట్టాలి. 11 గంటల తర్వాత ఎండ తీవ్రంగా ఉండి గింజపై పగుళ్ళు వచ్చే అవకాశముంది. గింజలో తేమ శాతం 13 కన్నా తక్కువ వచ్చేంత వరకు ఆరబెట్టాలి. ఎక్కువగా ఉన్నట్లయితే శ్వాసక్రియ,

బూజు పెరిగి, పురుగుపట్టి, విత్తనం చెడి, మొలక శాతం తగ్గుతుంది. గింజల్లో అధిక శాతం తేమ ఉన్నా లేక అధికంగా ఆరబెట్టినా గింజల్లో విరుగుళ్ళు అధికమవుతాయి. విత్తనాన్ని ఎప్పటికప్పుడు కొత్త సంచుల్లో నిల్వ చేసుకోవడం ఎంతో శ్రేయస్కరం.

## 'శ్రీ'వరిసాగు పద్ధతి (తక్కువ నీటితో అధిక దిగుబడులకు)

'శ్రీ' వరిసాగు పద్ధతిలో తక్కువ ఖర్చు మరియు తక్కువ నీటితో అధిక దిగుబడులు పొందవచ్చును.

'శ్రీ' వరి సాగు పద్ధతి, 1980 దశకంలో 'మడగాస్కర్' దేశంలో రూపొందించబడింది. చైనా, ఇండోనేషియా, కంబోడియా, థాయిలాండ్, బంగ్లాదేశ్, శ్రీలంక మరియు భారతదేశంలో ముఖ్యంగా మన రాష్ట్రంలో చాలా మంది రైతులు ఈ పద్ధతిని అవలంభిస్తున్నారు.

సాధారణ పద్ధతిలో ఎకరాకు 20 కిలోల విత్తనం అవసరమయితే 'శ్రీ' పద్ధతిలో 2 కిలోల విత్తనం సరిపోతుంది. ఈ పద్ధతిలో రసాయనిక ఎరువులు మరియు పురుగు మందుల ఖర్చుకూడా చాలా తక్కువ.

'శ్రీ' పద్ధతి, వరిపైరు సహజంగా పెరగటానికి దోహదపడుతుంది. కాబట్టి వరి చాలా ఆరోగ్యంగా ఉంటుంది. వేర్లు విస్తారంగా వ్యాప్తి చెంది, లోతుకు చొచ్చుకుపోయి, భూమి లోపల పొరల నుండి పోషక పదార్ధాలను తీసుకోగలుగుతాయి. సాధారణ సాగు పద్ధతిలో మూడు దుబ్బులను కలిపి పీకడానికి 28 కిలోల బలం కావలసి వస్తే 'శ్రీ' పద్ధతిలో సాగు చేసిన ఒక వరి దుబ్బును పీకడానికే 53 కిలోల బలం అవసరమవుతుంది.

వరి బాగా పెరిగి ఎక్కువ దిగుబడి నివ్వాలంటే పొలంలో ఎప్పుడూ నీరు నిలువ ఉండాలని రైతులు భావిస్తారు. కాని, వరి నీటిలో బ్రతకగలదు కానీ నీటి మొక్క కాదు. పొలంలో నీరు నిల్వ ఉన్నప్పుడు వరి వ్రేళ్ళలో గాలి సంచులు తయారవుచేయడానికి చాలా శక్తిని వినియోగిస్తుంది. అంటే, ధాన్యం తయారుచేయటానికి ఉపయోగపడాల్సిన శక్తి గాలి సంచులు తయారు చేసి తద్వారా బ్రతకడానికి వాడుకుంటుంది. అంతేగాక వరిలో పూత దశకు వచ్చేటప్పటికి, 70 శాతం వేర్ల కొసలు కృశించి పోషకాలను తీసుకోలేని స్థితిలో ఉంటాయి. శ్రీ పద్ధతిలో వరి పొలంలో నీరు నిలువ ఉ ండకుండా చూడాలి. కాబట్టి ఈ పద్ధతిలో వరి సాగుకు సాధారణంగా వరి పండించడానికి అవసరమయ్యే నీటిలో సగం నుండి మూడోవంతు నీరుమాత్రం సరిపోతుంది.

'శ్రీ' సాగు పద్ధతిలో పాటించాల్సిన 6 ముఖ్యమైన యాజమాన్య పద్ధతులు

1. **లేతనారు నాటటం :** 8 నుంచి 12 రోజుల వయస్సుగల రెండు ఆకుల నారును మాత్రమే నాటాలి. దీని వలన అధిక సంఖ్యలో పిలకలు వేస్తాయి. వేర్లు బాగా వ్యాపిస్తాయి.
2. **జాగ్రత్తగా నాటటం :** నారుమడి నుండి మొక్కను జాగ్రత్తగా, వేరు, బురద, గింజతో సహా తీసి పొలంలో పైపైన నొక్కి పెట్టాలి. లోతుగా నాటకూడదు. దీనివలన పీకేటప్పుడు సహజంగా ఉండే తీవ్రమైన వత్తిడికి మొక్క గురి కాకుండా బ్రతికి, త్వరగా పెరిగి అధిక సంఖ్యలో పిలకలు చేస్తుంది.
3. **దూరదూరంగా నాటటం :** మొక్కకు మొక్కకు, చాలుకు చాలుకు మధ్య 25 సెం.మీ. దూరం ఉండేటట్లు నాటాలి. భూసారం ఎక్కువగా ఉండే భూముల్లో ఇంకా ఎడంగా కూడా నాటుకోవచ్చు.
4. **కలుపు నివారణ :** పొలంలో నీరు నిలవకుండా చూస్తాం కాబట్టి, కలుపు సమస్య ఎక్కువ. కలుపు నివారణకు, రోటరీ/కోనో వీడర్‌తో, నాటిన 10 రోజులకు ఒకసారి, ఆ తర్వాత 10 రోజుల వ్యవధిలో మరో మూడుసార్లు నేలను కదిలిస్తే, కలుపు మొక్కలు నేలలో కలిసిపోతాయి. ఈవిధంగా కలియబెట్టడం వలన ప్రతిసారీ షుమారు హెక్టారుకు 1 టన్ను పచ్చిరొట్ట భూమికి చేరుతుంది. రోటరీ/కోనో వీడర్ వాడకం వలన వేరుకు బాగా ఆక్సీజన్ అందుతుంది. దాంతో సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది నత్రజనిని స్థిరీకరిస్తాయి. రెండుసార్ల కంటే ఎక్కువగా రోటరీ/కోనో వీడర్‌తో పనిచేసినప్పుడు ఒక్కొక్కసారికి హెక్టారుకు 2 టన్నుల అధిక దిగుబడి వస్తుందని రైతుల అనుభవం తెలియజేస్తున్నది.

5. **నీటి యాజమాన్యం :** నీటి యాజమాన్యం చాలా జాగ్రత్తగా చేపట్టాలి. పొలం తడిగా ఉండాలి గాని నీరు నిలవకూడదు. నీరు ఎక్కువైతే బయటకు పోవటానికి వీలుగా ప్రతి 2 మీటర్లకి ఒక కాలువ ఏర్పాటు చేయాలి. మధ్య మధ్యలో పొలం ఆరితే నీరు పెడుతుండాలి. దాంతో వేర్లు ఆరోగ్యంగా వృద్ధి చెందుతాయి.

6. **సేంద్రీయ ఎరువులు :** సేంద్రియ ఎరువులు బాగా వాడి భూసారం పెంచాలి. ప్రస్తుత పరిస్థితుల్లో రసాయనిక ఎరువులు కూడ పైరుకు తొలిదశలో వాడవచ్చు. కాని, ముందు, ముందు సేంద్రియ ఎరువులు వాడి, రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలి.

'శ్రీ' పద్ధతిలో 8 నుంచి 12 రోజుల నారు నాటటంతో వేర్లు బాగా వృద్ధిచెంది బలంగా ఉండి 30 నుండి 50 పిలకలు వేస్తుంది. శ్రీ సాగులోని 6 యాజమాన్య పద్ధతులను తూచ తప్పకుండా పాటిస్తే ఒక్కో మొక్కకు 50 నుండి 100 కి పైగా బలమైన పిలకలు వచ్చి అన్నీ కూడా ఒకేసారి పొట్ట దశకు చేరి పెద్ద పెద్ద కంకులు వేస్తాయి. కంకులలో గింజలు (400 వరకు) బాగా పాలు పోసుకొని దృఢంగా ఉంటాయి. 'శ్రీ' పద్ధతి భూమిలోని సూక్ష్మజీవులను బాగా వృద్ధి చేస్తుంది. ఈ సూక్ష్మజీవులు సహజంగానే పైరుకు కావలసిన పోషక పదార్థాలను అందజేస్తాయి. కాబట్టి ఈ పద్ధతి భూసారాన్ని పెంచుతూ సుస్థిర దిగుబడుల నివ్వగలదు.

**'శ్రీ' నారుమడి యాజమాన్యం :** 'శ్రీ' పద్ధతిలో వరినారును 8 నుండి 12 రోజుల దశలో నాటాలి కాబట్టి నారు పెంచడంలో మెళుకువలు పాటించాలి. 2 కిలోల విత్తనాన్ని ఒక సెంటు భూమిలో చల్లి నారు పెంచితే ఎకరాకు సరిపోతుంది. భూమిని మెత్తగా దున్ని, దమ్ముచేసి, ఎత్తుగా తయారుచేసి, చుట్టూ కాలువ తీయాలి. తడిమట్టి జారిపోకుండా నారుమడి చుట్టూ చెక్కతోగాని, బొంగులతోగాని ఊతం ఏర్పాటు చేయాలి. నారుమడి తయారైఊన తర్వాత చివికిన మెత్తటి పశువుల ఎరువును ఒక పొరలాగా చల్లి, దానిమీద 24 గంటలు నానబెట్టి, 24 గంలు మండె కట్టిన మొలకెత్తిన విత్తనాన్ని పలుచగా చల్లాలి. విత్తనాలపైన మరలా మరోపొర పశువుల ఎరువు చల్లి గడ్డితో కప్పాలి. మొలక వచ్చిన వెంటనే గడ్డిని తీసివేయాలి. రోజూ నీరు చల్లుతూ ఉంటే 8 రోజులలో వరి నారు 2-3 ఆకులతో దృఢంగా పెరుగుతుంది. నారుమడి నుండి నారు పీకకుండా, మట్టితో సహా పొలంలోకి తీసుకువెళ్ళి, గింజ, బురదతో సహా 25×25 సెం.మీ. ఎడంగా ముందుగా మార్కర్ పరికర సహాయంతో గీతలు గీసుకొని గీతలు కలిసే ప్రాంతంలో ఒక్కొక్క మొక్కను పైపైన నాటాలి.

**ప్రధాన పొలం తయారీ :** సాధారణ పద్ధతుల్లో వరి నాటేటప్పుడు భూమిని తయారు చేసినట్లుగానే 'శ్రీ' పద్ధతిలో వరి నాటటానికి కూడా తయారుచేయాలి. అయితే, ఈ పద్ధతిలో పొలం తడిగా ఉండాలిగాని, నీరు నిలువ ఉండకూడదు కాబట్టి నీరు ఎక్కువైన వెంటనే పోవడానికి ఏర్పాటు చేయాలి మరియు పొలాన్ని బాగా చదును చేయాలి. దమ్ముచేసి చదును చేసిన పొలంలో చేతితో లాగే రోలర్ మార్కర్‌తో 25 × 25 సెం.మీ.దూరంలో నిలువుగా మరియు అడ్డంగా గీతలు గీయాలి. నాలుగు గీతలు కలిసిన చోట వరి నారు మొక్కలను పైపైన గుచ్చాలి. ఏ మాత్రం నీరు నిలువ ఉన్నా బయటకు పోవటానికి వీలుగా ప్రతి 2 మీటర్లకు ఒక కాలవ ఏర్పాటు చేయాలి.

వరి సాగుపై మరిన్ని వివరాలకు 'మారుటేరు, రాగోలు, నెల్లూరు, నంద్యాల, జగిత్యాల, రుద్రూరు, వరంగల్, బాపట్ల మరియు రాజేంద్రనగర్‌లలోని వరి పరిశోధనా స్థానాలను' సంప్రదించగలరు. వీటి పూర్తి చిరునామా మరియు ఫోన్ నెంబర్లు ఈ పుస్తకం మొదటి పేజీల్లో తెలుపబడ్డాయి.

'శ్రీ' విధానంలో ఉపయోగించే మార్కర్ (ధర రూ. 1124/-) మరియు కోనో వీడర్(ధర రూ. 1334/-) కొరకు 'ప్రధాన శాస్త్రవేత్త (వ్యవసాయ ఇంజనీరింగ్), వ్యవసాయ పనిముట్లు మరియు యంత్రాల విభాగం, రాజేంద్రనగర్, హైద్రాబాద్ - 500 030' వారిని సంప్రదించగలరు. ఫోన్ నెం. 040-24018277 లేదా 040-24015011 ఎక్స్‌టెన్షన్ : 438

**పట్టిక 2 : వివిధ ప్రాంతాలకు (సిఫారసు చేయబడిన) వరి రకాలు**

| పంటకాలం/ పరిస్థితి | కృష్ణా మండలం | గోదావరి మండలం | ఉత్తర కోస్తా మండలం | దక్షిణ మండలం | ఉత్తర తెలంగాణా మండలం | మధ్య తెలంగాణా మండలం | దక్షిణ తెలంగాణా మండలం | అల్పవర్ష ప్రాంత మండలం | ఉన్నత శ్రేణి గిరిజన మండలం |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 1. ఎర్లీ ఖరీఫ్, ముందుగా నాట్లు వేయటానికి | – | – | పుష్పల కాటన్ దొర సన్నాలు | భరణి, నిధి శ్రావణి, సోమశిల | ఓరుగల్లు సాంబ మషూరి | ఓరుగల్లు సాంబ మషూరి | – | – | పుష్కల, రాశి, ఐ.ఆర్.–64 |
| 2. సార్వా, సాధారణ పరిస్థితుల్లో | స్వర్ణ, చైతన్య, కృష్ణవేణి, ప్రతిభ, దీప్తి, సూర్య, బాపట్ల సన్నాలు ఇంద్ర, ప్రకాశం జిల్లాకు శ్రీరంగ, ఎన్ఎల్ఆర్–9674, పార్థివ, స్వర్ణముఖి | స్వర్ణ, చైతన్య, కృష్ణవేణి, ప్రతిభ, సూర్య తొలకరి, గోదావరి, ఇంద్ర, అమర | శ్రీకాకుళం, సన్నాలు, స్వర్ణ, చైతన్య, వసుంధర సోనా మషూరి శ్రీకుర్మ, విజేత | పెన్నా, సింహపురి, తిక్కన, పినాకిని, సావిత్రి, శ్రీరంగ, ఎన్ఎల్ఆర్–9674,వేదగిరి పార్థివ | విజేత, కేశవ, భద్రకాళి, పోతన, ఇందూర్ సాంబ, కావ్య, వర్ష, తెల్లహంస, పేలాల వడ్లు, జగిత్యాల సన్నాలు, పొలాసప్రభ వరంగల్ సన్నాలు, జగిత్యాల, సాంబ, మానేర్‌సోన | విజేత, కేశవ శివ, భద్రకాళి, పోతన, కావ్య, దివ్య, తెల్ల హంస, జగిత్యాల సన్నాలు, పొలాస ప్రభ, వరంగల్ సన్నాలు, రామప్ప | సాంబమషూరి, సాగర్ సాంబ, ఎర్లీసాంబ, రాజవడ్లు, చందన్, కావ్య, సలీమ, సత్య, ఎర్ర మల్లెలు, తెల్ల హంస, సుమతి, తారామతి | సాంబ మషూరి, సోనా మషూరి, దీప్తి, నంద్యాల సన్నాలు | శ్రీకాకుళం సన్నాలు, ఫల్గుణ, వసుంధర, సురక్ష, విజేత |
| 3. సార్వాలో నారుమడిలో ఆలస్యమై, ముదురు నారు నాటటానికి అనువైన రకాలు | స్వర్ణ, ఇంద్ర, బాపట్ల సన్నాలు, అమర | స్వర్ణ చైతన్య, ఇంద్ర, అమర | శ్రీకాకుళం సన్నాలు, స్వర్ణ | సింహపురి, తిక్కన, శ్రీరంగ, స్వర్ణముఖి, పార్థివ | స్వర్ణ, వరంగల్ సన్నాలు | స్వర్ణ, వరంగల్ సన్నాలు | స్వర్ణ, ఫల్గుణ, సురేఖ, కావ్య, ఎర్రమల్లెలు, తెల్లహంస, పోతన, సాంబ మషూరి | సాంబ మషూరి, సోనామషూరి | సోనామషూరి |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 4. దోమపోటు ఆశించే ప్రాంతాలకు | చైతన్య, కృష్ణవేణి,దీప్తి, ఇంద్ర, అమర | చైతన్య, కృష్ణవేణి, దీప్తి, ఇంద్ర, గోదావరి, అమర | చైతన్య, దీప్తి, విజేత | దీప్తి, విజేత | – | – | – | దీప్తి | దీప్తి, విజేత |
| 5. ముంపు ప్రాంతాలకు | బాపట్ల సన్నాలు, స్వర్ణ, కృష్ణవేణి, ఇంద్ర | బాడవ మషూరి, ఇంద్ర, స్వర్ణ | శ్రీకాకుళం సన్నాలు, బాడవమషూరి | బాడవమషూరి, సావిత్రి | – | – | – | – | స్వర్ణ |
| 6. చౌడుభూములకు | దీప్తి, వికాస్, వేదగిరి, సోమశిల | స్వర్ణ, దీప్తి, | దీప్తి, వికాస్, సోమశిల | వేదగిరి, స్వర్ణముఖి, సోమశిల | వికాస్ | వికాస్ | వికాస్ | – | – |
| 7. సార్వాలో ఆలస్యంగా నాటటానికి | స్వర్ణ, చైతన్య, విజేత, కాటన్ దొర సన్నాలు | స్వర్ణ, చైతన్య, విజేత, కాటన్ దొర సన్నాలు | వసుంధర, సురక్ష, వంశి, కాటన్‌దొర సన్నాలు | స్వర్ణముఖి, స్వాతి, శ్రావణి, సత్య, అపూర్వ | కేశవ, సురేఖ, పోతన, దివ్య, భద్రకాళి, ఇందూర్ సాంబ, శివ, ఎర్రమల్లెలు | కావ్య, సురేఖ, ఎర్రమల్లెలు, తెల్లహంస, | సురేఖ, కావ్య, ఎర్రమల్లెలు, సత్య, తెల్ల హంస, కృష్ణ హంస, రాజవడ్లు | సాంబ మషూరి సోనామషూరి, నంద్యాల సన్నాలు, సత్య, స్వాతి, సోమశిల, శ్రావణి | – |
| 8. వర్షాధారపు మెట్ట ప్రాంతాలకు | యంటియు–9993, మారుటేరు సన్నాలు, వరాలు | యంటియు–9993, మారుటేరు సన్నాలు, వరాలు | పుష్కల, యంటియు–9993, మారుటేరు సన్నాలు, వరాలు, శ్రీ సత్య | – | యంటియు–9993, రుద్రమ, వరాలు | – | – | – | పుష్కల, యంటియు–9993, మారుటేరు సన్నాలు, శ్రీ సత్య |
| 9. ఆరుతడి ప్రాంతాలకు | స్వర్ణ, యంటియు–9993, మారుటేరు సన్నాలు, స్వర్ణ ముఖి, కాటన్ దొర సన్నాలు, విజేత | స్వర్ణ, యంటియు–9993, మారుటేరు సన్నాలు, కాటన్‌దొర సన్నాలు, విజేత | స్వర్ణ, సోనా మషూరి, కాటన్‌దొర సన్నాలు, విజేత | తిక్కన, స్వర్ణముఖి, విజేత | వరాలు | వరాలు | స్వాతి, నంద్యాల సన్నాలు | – | – |

**పట్టిక 3 : దాళ్వా సాగుకు అనువైన వరి రకాలు**

| పంటకాలం/ పరిస్థితి | కృష్ణా మండలం | గోదావరి మండలం | ఉత్తర కోస్తా మండలం | దక్షిణ మండలం | ఉత్తర తెలంగాణా మండలం | మధ్య తెలంగాణా మండలం | దక్షిణ తెలంగాణా మండలం | అల్పవర్ష ప్రాంత మండలం | ఉన్నత శ్రేణి గిరిజన మండలం |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 1. సాధారణ పరిస్థితుల్లో | కాటన్‌దొర సన్నాలు, విజేత, ఐఆర్ 64, జగిత్యాల సన్నాలు, నెల్లూరుమషూరి | కాటన్‌దొర సన్నాలు, విజేత, ప్రభాత్, ఐఆర్ 64, జగిత్యాల సన్నాలు, నెల్లూరుమషూరి | పుష్కల, కాటన్‌దొర సన్నాలు, విజేత | స్వర్ణముఖి, స్వాతి, విజేత, అపూర్వ, కాటన్‌దొర సన్నాలు, జగిత్యాల సన్నాలు, నెల్లూరుమషూరి | దివ్య, ఎర్రమల్లెలు, ఇందూర్ సాంబ, వరంగల్ సన్నాలు | దివ్య, ఎర్ర మల్లెలు, వరంగల్ సాంబ, వరంగల్ సన్నాలు, ఇంరూర్ సాంబ | సురేఖ, కావ్య, కేవశ, తెల్ల హంస, సత్య | స్వాతి, సత్య, రాశి, నంద్యాల సన్నాలు, కాటన్‌దొర సన్నాలు, నెల్లూరు మషూరి | పుష్కల, కాటన్‌దొర సన్నాలు, విజేత |
| 2. ఆలస్యంగా వేయటానికి | కాటన్‌దొర సన్నాలు | కాటన్‌దొర సన్నాలు | పుష్కల, కాటన్‌దొర సన్నాలు | స్వాతి,శ్రావణి, సత్య, సోమ శిల, విజేత, కాటన్‌దొర సన్నాలు | తెల్లహంస, సత్య, రాశి, కేశవ, వర్ష, పోతన, ఐఆర్ 64 | తెల్లహంస, రాశి, కేశవ, వర్ష, పోతన, ఐఆర్ 64 | ఎర్రమల్లెలు, ప్రసన్న, రాశి, పోతన, ఐఆర్ 64, కృష్ణ హంస | స్వాతి, శ్రావణి, సత్య, రాశి | పుష్కల, ఐఆర్ 64, అభయ, రాశి |
| 3. దోమపోటు ఆశించే ప్రాంతాలకు | విజేత, కాటన్‌దొర సన్నాలు | విజేత, కాటన్‌దొర సన్నాలు | విజేత, కాటన్ దొర సన్నాలు | దీప్తి, విజేత, కాటన్‌దొర సన్నాలు | కాటన్‌దొర సన్నాలు | కాటన్‌దొర సన్నాలు | కాటన్‌దొర సన్నాలు | – | కాటన్‌దొర సన్నాలు |
| 4. చౌడు పొలాలకు | సోమశిల | – | సోమశిల | సోమశిల | వికాస్ | వికాస్ | వికాస్ | – | – |

పట్టిక 4 : వరి రకాల పంటకాలం, దిగుబడి మరియు ఇతర గుణగణాలు

| రకం | ఋతువు | పంటకాలం (రోజుల్లో) | దిగుబడి (ఎకరాకు టన్నుల్లో) | గింజ నిద్రావస్థ (వారాలు) | పురుగులు, తెగుళ్ళను తట్టుకొనే శక్తి | గుణగణాలు |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| స్వర్ణ (యంటియు-7029) | ఖరీఫ్ | 150 | 3.0 | 3 | ఎండాకు తెగులు | వివిధ రకాల భూముల్లోను, వాతావరణ పరిస్థితుల్లోను, రెండు పంటలు పండించు ప్రాంతాలకు స్థిరమైన దిగుబడి నిచ్చే సన్నని గింజ గల రకం. తక్కువ నత్ర జనితో అధిక దిగుబడి నిస్తుంది. చేను మీద గింజ మొలకెత్తదు. చౌడు భూమిలో కూడా పండించవచ్చు. |
| చైతన్య (యంటియు-2067) | ఖరీఫ్ | 150 | 2.5 | 4 | సుడిదోమ | క్రిష్ణా-గోదావరి డెల్టాకు అనుకూలం. చేను పడిపోదు. సన్న బియ్యం. |
| కృష్ణవేణి (యంటియు-2077) | ఖరీఫ్ | 150 | 2.5 | 4 | సుడిదోమ | సన్నబియ్యం. గింజ చేను మీద రాలే స్వభావం ఉంది. అందువల్ల కర్ర పచ్చి మీద కోయటం మంచిది. |
| వజ్రం (యంటియు-5249) | ఖరీఫ్ | 150 | 2.5 | 4 | సుడిదోమ | సన్నబియ్యం. |
| ప్రతిభ (యంటియు-5293) | ఖరీఫ్ | 155-160 | 3.0 | 2 | సుడిదోమ | మిక్కిలి సన్నబియ్యం. అన్నానికి బాగుంటుంది. |
| దీప్తి (యంటియు-4870) | ఖరీఫ్ | 150 | 2.5 | 5 | సుడిదోమ, కొంతమేర ఎండాకు తెగులు, టుంగ్రోవైరస్ | చేను పడిపోదు. సన్నబియ్యం. చౌడు పొలాలకు కూడా అనువైనది. |
| నంది (యం.టి.యు.-5182) | ఖరీఫ్ | 150-155 | 2.5 | - | సుడిదోమ | గింజ సన్నం. కె.సి. కాల్వ ప్రాంతాలకు అనువైనది |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|
| తొలకరి (యంటియు-1031) | ఖరీఫ్ | 155 | 2.5 | | సుడిదోమ, ఎండాకు తెగులు | కాండం దళసరి, చేను పొలంపై పడిపోదు. గింజ తెలుపు. |
| గోదావరి (యంటియు-1032) | ఖరీఫ్ | 150 | 2,5 | | సుడిదోమ | గింజ సన్నరకం. ఎరుపు గింజ, కాండం దళసరి. |
| ఇంద్ర (యంటియు-1061) | ఖరీఫ్ | 150 | 2.5 | | సుడిదోమ | సన్నగింజ, తెలుపు, 2-3 వారాల నిద్రావస్థ, చేనుపై పడిపోదు. 10 రోజులు ముంపును తట్టుకొనును. |
| బాపట్ల సన్నాలు (బిపిటి 1768) | ఖరీఫ్ | 165 | 2.5 | | ఎండాకు తెగులు | సన్నగింజ, క్రిష్ణా పశ్చిమ డెల్టాకు అనువైనది. 10 రోజుల ముంపును తట్టుకొనును. |
| బాడవ మషూరి (పియల్ఎ-1100) | ఖరీఫ్ | 160 | 2.5 | - | | నీరు నిల్వవుండు పల్లపు ప్రాంతాలకు అనువైన రకం. గింజలు సన్నగా మషూరి రకాన్ని పోలి వుంటాయి. గింజ సులువుగా రాలే స్వభావం ఉంది. కోత సమయంలో వర్షమొస్తే గింజ మొలకెత్తు తుంది. |
| విజేత (యంటియు-1001) | ఖరీఫ్<br>రబీ | 140<br>120 | 2.5<br>3.2 | 6 | సుడిదోమ, అగ్గితెగులు | కోస్తా జిల్లాల్లో రెండు పంటలు పండించటానికి అనుకూలమైనది. సన్నబియ్యం. జింకు ధాతు లోపానికి తట్టుకొనలేదు. |
| కాటన్‌దొర సన్నాలు (యంటియు-1010) | రబీ | 120 | 3.2 | 3 | సుడిదోమ, అగ్గితెగులు కొంత వరకు | గింజ ఐ.ఆర్.64 లాగా సన్నరకం. జింకు లోపం విజేతలో వచ్చినట్లుగా రాదు. ఐ.ఆర్.64, విజేత సాగుచేసే ప్రాంతాల్లో అనుకూలం. |
| ప్రభాత్ యంటియు-3626) | ఖరీఫ్<br>రబీ | 135 | 2.5<br>3.2 | 3 | అగ్గితెగులు | గోదావరి జిల్లాల్లో దాళ్వాకు అనువైనది. చేను పడిపోదు. ముతక బియ్యం. |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|
| సోనామషూరి (బిపిటి-3291) | ఖరీఫ్ | 135-140 | 2.5 | 2 | అగ్గితెగులు | గింజసన్నం |
| ఐఆర్-64 | రబీ | 120 | 3.0 | 2 | అగ్గితెగులు | అతి సన్న బియ్యం. |
| సూర్య బిపిటి-4358) | ఖరీఫ్ | 145 | 2.5 | - | సుడిదోమ | సన్నబియ్యం. నాగార్జుసాగర్ ప్రాజెక్టు మరియు క్రిష్ణా పశ్చిమ డెల్టాలోను అనుకూలం. |
| నంద్యాల సన్నాలు (యన్‌డియల్ఆర్-8) | ఖరీఫ్<br>రబీ | 135<br>125 | 3.0 | - | దోమకు కొంత వరకు | నీటి ఎద్దడికి తట్టుకునే సన్నగింజ రకం. గింజ సాంబ మషూరిని పోలి యుంటుంది. |
| రాశి (ఐఇటి-1444) | ఖరీఫ్<br>రబీ | 115 | 2 | - | - | జింకు ధాతు లోపాన్ని తట్టుకోగలదు. వర్షాభావ పరిస్థితిలో కూడా నిలువ గలదు. |
| యం.టి.యు.-9993 | ఖరీఫ్ | 110 | 1.2 (మెట్టలో)<br>1.5 (ఆరుతడి) | 2 | అగ్గితెగులు | వర్షాధారపు పంటగా/ఆరుతడి పైరుగా అనువైనది. |
| మారుటేరు సన్నాలు (యంటియు-1006) | ఖరీఫ్ | 110-115 | 1.2 (వర్షాధారం)<br>1.5 (ఆరుతడి) | - | | వర్షాధారపు పంటగా/ ఆరుతడి పైరుగా అనువైనది. అతి సన్నగింజ. |
| ఫల్గుణ (ఆర్‌పిడబ్ల్యు 6-17) | ఖరీఫ్ | 140-145 | 2.5 | 3 | ఉల్లికోడు, అగ్గితెగులు | గింజ పొడవుగా నాణ్యత కలిగి వుంటుంది. గోదావరి డెల్టా మరియు నాగార్జుసాగర్ ప్రాంతాలకు అనువైనది. |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|
| పుష్కల (ఆర్‌జియల్-2624) | షష్ఠికం | 105 | 2.0 | - | - | సన్నబియ్యం. అధిక దిగుబడి నిచ్చే వర్షాధారపు పంటగా ఉపయోగించవచ్చు. |
| వసుంధర (ఆర్‌జియల్ -2538) | ఖరీఫ్ | 135 | 2.5 | - | ఉల్లికోడు | ఆలస్యంగా విత్తి (ఆగష్టు-సెప్టెంబర్) ఆలస్యంగా నాటటానికి అనువైనది. |
| మహేంద్ర (ఆర్‌జియల్-1750) | ఖరీఫ్ | 150 | 2.5 | - | - | గింజ చాలా సన్నం. నారుమడిలో ఆలస్యమైనా తట్టుకొంటుంది. లోతట్టు పొలాలకు అనువైనది. |
| వంశి | ఖరీఫ్ | 130-135 | 2.5 | - | - | గింజ సన్నం. నీటి ఎద్దడికి తట్టు కొంటుంది. ఆలస్యంగా సాగు చేయటానికి అనువైనది. |
| సురక్ష | ఖరీఫ్ | 125 | 2.5 | - | ఉల్లికోడు | - |
| శ్రీకాకుళం సన్నాలు (ఆర్‌జియల్-2537) | ఖరీఫ్ | 165 | 3.0 | - | ఉల్లికోడు | మిక్కిలి సన్న బియ్యం. 60 రోజుల వరకు నాటుకొనవచ్చు. చేను పడిపోదు. |
| క్రొత్తమొలగొలుకులు 74 (యన్‌యల్ఆర్-9674) | ఖరీఫ్ | 165-170 | 2.5 | - | అగ్గితెగులు కొంతవరకు | గింజ వెన్నుపై మొలకెత్తదు. గింజలు యన్‌యల్ఆర్-9672 కంటె నాణ్యమైనవి. |
| పినాకిని (యన్‌యల్ఆర్9672 -96) | ఖరీఫ్ | 160 | 2.5 | - | అగ్గితెగులు | ధాన్యం మొలగొలుకులను పోలి వుంటుంది. |
| తిక్కన యన్‌యల్ఆర్-27999) | ఖరీఫ్ | 165 | 2.5 | - | అగ్గితెగులు | ధాన్యం మొలగొలుకులను పోలి వుంటుంది. |
| సింహపురి (యన్‌యల్ఆర్-28600) | ఖరీఫ్ | 160-170 | 3.0 | - | అగ్గితెగులు | ధాన్యం మొలగొలుకులను పోలి వుంటుంది. ముదురు నారు నాటుటకు అనువైనది. |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|
| శ్రీరంగ (యన్‌యల్‌ఆర్-28523) | ఖరీఫ్ | 170 | 2.5 | - | అగ్గితెగులు | సన్నబియ్యం. ముదురు నారు నాటటానికి అనువైనది. |
| స్వర్ణముఖి (యన్‌యల్‌ఆర్-145) | ఎర్లీరబీ | 135 | 3.2 | - | అగ్గితెగులు | నీటి ఎద్దడిని తట్టుకొంటుంది. అతి సన్న బియ్యం. చౌడును తట్టు కొంటుంది. |
| వేదగిరి (యన్‌యల్‌ఆర్-33641) | ఖరీఫ్ | 150-155 | 2.5 | - | అగ్గితెగులు, టుంగ్రోవైరస్ | గింజ మధ్యస్థ సన్నం. చౌడును తట్టు కొంటుంది. మొలగొలుకులు వేసే ప్రాంతాల్లో అనువైనది. |
| భరణి (యన్‌యల్‌ఆర్-30491) | ఎర్లీ ఖరీఫ్ (వేసవి) | 125 | 2.5 | - | టుంగ్రోవైరస్ | సన్నబియ్యం. నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో ఎడగారు పంట కాలానికి అనుకూలమైనది. |
| సోమశిల (యన్‌యల్‌ఆర్-33358) | అన్ని కాలాలకు | 105-110 | 2.5 | - | అగ్గితెగులు | బియ్యం అతిసన్నం. ఎగుమతికి అనువైనది. చౌడు భూముల్లో కూడా సాగుకు అనుకూలం. |
| స్వాతి (యన్‌యల్‌ఆర్-33057) | రబీ | 125 | 2.5 | - | అగ్గితెగులు | మిక్కిలి సన్నబియ్యం. ఐ.ఆర్.20కి ప్రత్యమ్నాయంగా సాగు చేసుకోవటానికి అనువైనది. చెరువులు మరియు బావుల క్రింద సాగు చేసుకోవచ్చు. |
| శ్రావణి (యన్‌యల్‌ఆర్-33359) | రబీ | 120 | 2.5 | - | అగ్గితెగులు | ధాన్యం ఐ.ఆర్.36 రకాన్ని పోలి వుంటుంది. నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు అనువైనది. |
| సావిత్రి (సి.ఆర్.1009) | ఖరీఫ్ | 150 | 2.5 | - | - | గింజముతక, దోమకు తట్టుకోదు. ముంపు ప్రాంతాలకు అనుకూలం. |
| అపూర్వ (యన్‌యల్‌ఆర్ 33654) | రబీ ఖరీఫ్ | 135 | 3.0 | - | అగ్గితెగులు | గింజ మధ్యస్థ సన్నం |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|
| తెల్లహంస | అన్ని కాలాలకు | 125 | 2.5 | - | అగ్గితెగులు, ఎండాకు తెగులు | పెరిగే దశలో చలిని కూడా తట్టుకుం టుంది. గింజ పొడవుగా నాణ్యత కలిగి ఉంటుంది. తెలంగాణాలో మరియు పరినర రాష్ట్రాలలో విస్తారంగా పండిస్తున్నారు. |
| క్రిష్ణ హంస | ఖరీఫ్ రబీ | 115-120 | 2.5 | - | అగ్గితెగులు | గింజ నాణ్యత కల్గి ఉంటుంది. చలికి కొంత వరకు తట్టుకొంటుంది. |
| సాంబ మషూరి (బిపిటి 5204) | ఖరీఫ్ | 145-150 | 2.5 | 4 | - | సన్నబియ్యం. వివిధ వాతావరణ పరిస్థితులకు అనుకూలం. |
| సాగర్‌సాంబ (ఆర్‌యన్‌ఆర్ 52147) | ఖరీఫ్ | 140 | 2.5 | 2 | అగ్గితెగులు, ఎండాకు తెగులు | మిక్కిలి సన్న బియ్యం. |
| రాజవడ్లు (ఆర్‌యన్‌ఆర్ 99377) | ఖరీఫ్ | 135 | 2.5 | 1 | ఆకుఎండు తెగులు, అగ్గితెగులు | సన్నబియ్యం |
| చందన్ (ఆర్‌యన్‌ఆర్ 74802) | ఖరీఫ్ | 145 | 2.5 | 1 | సుడిదోమ, అగ్గితెగులు | సన్నబియ్యం |
| ఎర్లీసాంబ (ఆర్‌యన్‌ఆర్‌యం-7) | ఖరీఫ్ | 130-135 | 2.5 | 2 | - | తెలంగాణా, రాయలసీమలో సాంబ మషూరి స్థానంలో సాగుచేయటానికి అనువైనది. |
| సత్య (ఆర్‌యన్‌ఆర్ 1446) | ఖరీఫ్, రబీ | 120 | 2.5 | - | అగ్గితెగులు | గింజ పొడవుగా సన్నగా వుంటుంది. |
| సురేఖ | ఖరీఫ్ | 135 | 2.5 | 2 | ఉల్లికోడు | సన్నబియ్యం. |
| వికాస్ | ఖరీఫ్ | 120-125 | 2.0 | - | - | గింజ చాలా సన్నం. చౌడును తట్టు కొంటుంది. |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|
| సుమతి (ఆర్‌యన్‌ఆర్ 18833) | ఖరీఫ్ | 135-140 | 2.0 | | ఉల్లికోడు, అగ్గితెగులు | సువాసన కల్గిన అతిసన్న గింజ రకం. హెచ్చు నత్రజని వేస్తే గింజ పగులు తుంది. |
| సలీమ (ఆర్‌యన్.ఆర్-29692) | ఖరీఫ్/ రబీ | 135 | 2.5 | - | అగ్గితెగులు, ఎండాకు తెగులు | గింజ సన్నం. |
| పోతన (డబ్ల్యుజియల్ 22245) | ఖరీఫ్ రబీ | 125 | 2.5 | - | ఉల్లికోడు, కాండం తొలుచు పురుగు కొంత వరకు | గింజ పొడవుగా సన్నగా వుంటుంది. |
| కావ్య (డబ్లుజియల్ 48684) | ఖరీఫ్ | 135 | 2.5 | 1 | ఉల్లికోడు | బియ్యం మధ్యస్థ రకం |
| దివ్య (డబ్ల్యుజియల్ 44645) | ఖరీఫ్ రబీ | 125 | 2.5 | 1 | ఉల్లికోడు | గింజ పొడవుగా సన్నగా వుంటుంది. |
| ఎర్రమల్లెలు (డబ్ల్యుజియల్ 20471) | ఖరీఫ్ రబీ | 120 | 2.5 | - | ఉల్లికోడు | నీటి ఎద్దడిని తట్టుకొంటుంది. గింజ పొడవుగా సన్నగా వుంటుంది. |
| కేశవ (డబ్ల్యుజియల్ 3825) | ఖరీఫ్ | 120-125 | 2.5 | - | ఉల్లికోడు | ధాన్యం సన్నగా వుంటుంది. ఖరీఫ్‌లో ఆలస్యంగా నాటటానికి అనువైనది. |
| రుద్రమ (ఆర్‌డిఆర్ 7555) | ఖరీఫ్ | 105 | 2.0 | - | ఉల్లికోడు, ఎండాకుతెగులు | నీటి ఎద్దడి మరియు ఇనుపధాతు లోపాన్ని తట్టుకొంటుంది. దక్షిణ తెలంగాణా ప్రాంతంలో వర్షాధారపు మరియు ఆరు తడి భూములకు అనుకూలం. |
| పేలాల వడ్లు (ఆర్‌డిఆర్- 8702) | ఖరీఫ్ | 135-140 | 2.0 | - | ఉల్లికోడు | ఉత్తర తెలంగాణాలో పేలాలకు అనువైనది. |
| జగిత్యాల సన్నాలు (జెజియల్ 1798) | ఖరీఫ్ | 120-125 | 2.5 | - | ఉల్లికోడు 1, 3, 4 | గింజ సన్నం. సాంబ మషూరి రకాన్ని పోలి వుంటుంది. |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|
| పొలాసప్రభ (జెజియల్ 384) | ఖరీఫ్ | 130–135 | 2.5 | – | ఉల్లికోడు 3 | గింజ సన్నం. నాణ్యత కల్గినది. |
| వరాలు (డబ్ల్యుజియల్ 14377) | ఖరీఫ్/ రబీ, ఎడగారు | 90–95 | 1.6 (వర్షాధారం) 2.5 (ఆరుతడి) | – | ఉల్లికోడు 1,3,5 | గింజ సన్నం. వర్షాధారపు మెట్టకు అనువైనది. |
| రాజేంద్ర | ఖరీఫ్ | 110 | 2.5 | – | – | చలికి, బెట్టకు కొంత వరకు తట్టుకొంటుంది., గింజ ముతక. మెరక భూములకు అనుకూలం. |
| ఓరుగల్లు (డబ్ల్యుజియల్ 47970) | ఖరీఫ్ | 135–145 | 2.0 | – | ఉల్లికోడు | సన్నబియ్యం. |
| భద్రకాళి (డబ్ల్యుజియల్ 3962) | ఖరీఫ్ | 135 | 2.0 | – | ఉల్లికోడు | మిక్కిలి సన్నబియ్యం. |
| శివ (డబ్ల్యుజియల్ 3943) | ఖరీఫ్ | 130–135 | 2.0 | – | ఉల్లికోడు, అగ్గితెగులు, పొడతెగులు కొంతవరకు | సన్నబియ్యం |
| వర్ష (ఆర్‌డిఆర్ 355) | రబీ | 125 | 2.0 | – | కాండం తొలుచు పురుగు, ఉల్లికోడు, ఆకు ముడత | సన్నబియ్యం |
| ఇందూర్‌సాంబ (ఆర్‌డిఆర్ 355) | ఖరీఫ్ | 120–125 | 2.5 | 1 | ఉల్లికోడు | మిక్కిలి సన్నబియ్యం. బియ్యం సాంబ మషూరిని పోలి వుంటుంది. |
| పార్థివ (యన్‌యల్‌ఆర్ 33892) | ఖరీఫ్ | 155 | 2.2 | – | అగ్గితెగులును తట్టుకొనును | సన్నబియ్యం, మొలగొలుకులు రకం. |
| శ్రీ కుర్మ (ఆర్‌జియల్ 2332) | ఖరీఫ్ | 150–155 | 2.1 | – | ఉల్లికోడు, అగ్గితెగులు, ముంపుకి తట్టుకొనును | సన్నబియ్యం |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|
| వరంగల్ సన్నాలు (డబ్ల్యు జియల్ 32100) | ఖరీఫ్ మరియు రబీ | 135 | 2.5 | - | | సన్నబియ్యం |
| పుష్యమి (యంటియు 1075) | ఖరీఫ్ మరియు రబీ | 135 | 2.5 | - | అగ్గితెగులు, సుడిదోమ | సన్నబియ్యం |
| నెల్లూరు మషూరి (యన్ఎల్ఆర్ 34449) | దాళ్వా | 125 | 3.2 | - | అగ్గితెగులును పూర్తిగా తట్టుకొంటుంది. | చేను మీద పడిపోదు. పొట్టి రకం. గింజ నాణ్యత కలిగి, సాంబ మషూరిని పోలి వుంటుంది. అగ్గితెగులు సమస్యగల దక్షిణ మండలానికి అనుకూలం. |
| అమర (యంటియు 1064) | సార్వా | 150 | 2.5 | 3 | దోమపోటు ఎండాకు తెగులు | చేను మీద పడిపోదు, గింజరాలదు. సన్న బియ్యం. కృష్ణా, గోదావరి మండలాలకు అనుకూలం. |
| రామప్ప (డబ్ల్యుజిఎల్ 23985) | సార్వా దాళ్వా | 125-130 | 2.5 | - | ఉల్లికోడు | చేను మీద పడిపోదు, గింజ నాణ్యత మధ్యస్థం. ఉల్లికోడు సమస్యగల ప్రాంతాలకి అనుకూలం. |
| తారామతి (ఆర్ఎన్ఆర్ 23064) | సార్వా దాళ్వా | 130-135 | 3.0 | - | ఉల్లికోడు, పొట్టకుళ్ళు | మంచి గింజ నాణ్యత కలిగి అన్నానికి బాగుంటుంది. చేను మీద పడిపోదు. చలిని కూడ తట్టుకుంటుంది. |
| శ్రీ సత్య (ఆర్ఎన్ఆర్ 1880) | సార్వా దాళ్వా | 110-120 | 2.0 | - | ఉల్లికోడు | ముతక రకం, వర్షాధార ప్రాంతాలకు అనుకూలం. చేను మీద పడిపోదు. |
| మానేర్‌సోన (జెజిఎల్ 3828) | సార్వా దాళ్వా | 130-135 140-145 | 2.5 | - | ఉల్లికోడు, టుంగ్రోవైరస్ | సన్నబియ్యం, ఆలస్యంగా నాట్లువేసే ఉత్తర తెలంగాణ ప్రాంతానికి అనుకూలం. |
| జగిత్యాల సాంబ (జెజిఎల్ 3844) | సార్వా దాళ్వా | 120-125 130-135 | 3.0 | - | ఉల్లికోడు | మంచిగింజ నాణ్యత కలిగి అన్నానికి బాగుంటుంది. చేను మీద పడిపోదు. చలిని తట్టుకుని ఉత్తర తెలంగాణ ప్రాంతానికి అనుకూలం |

**పట్టిక 5 : పురుగుల ఉధృతస్థాయి మరియు నివారణ చర్యలు**

| వరుస సంఖ్య | పురుగు | పురుగు ఆశించిన గుర్తులు | నిర్ణీత తీవ్రత స్థాయి | నివారణ |
|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) |
| 1. | ఉల్లికోడు | నారుమడి దశనుండి పిలకదశ వరకు నష్టపరుస్తుంది. అంకురం ఉల్లికాడ వలె పొడుగాటి గొట్టంగా మారి బయటకు వస్తుంది. కంకి వెయ్యదు. | నారుమడిలో: చ॥ మీ.కు 1 ఉల్లికోడు సోకిన పిలక<br>పిలక దశలో : 5 శాతం ఉల్లి గొట్టాలు లేక దుబ్బుకి 1 కోడు సోకిన పిలక | తట్టుకునే వంగడాల సాగు. ఒక సెంటు నారుమడిలో 160గ్రా॥ల కార్బోఫ్యురాన్ లేక 50 గ్రా॥ ఫోరేట్ గుళికలు విత్తనం మొలకెత్తిన 10 నుండి 15 రోజుల లోపల వేయాలి.<br>నాటిన 10 నుంచి 15 రోజులకు – ఎకరాకు కార్బోఫ్యురాన్ 10 కిలోలు లేక ఫోరేట్ 5 కిలోల గుళికలు వాడాలి. |
| 2. | కాండం తొలిచే పురుగు | నారుమడి నుండి ఈనిక దశ వరకు ఆశిస్తుంది.<br>పిలక దశలో – మొవ్వు చనిపోతుంది<br>ఈనిక దశలో – తెల్ల కంకులు వస్తాయి | నారుమడి: చ॥మీ. కు 1 తల్లి పురుగు లేదా గ్రుడ్ల సముదాయం<br>పిలకదశ : 5 శాతం చచ్చిన మొవ్వులు లేక 1 చ॥మీ.కు ఒక తల్లి పురుగు లేక గ్రుడ్ల సముదాయం. | క్లోరిఫైరిఫాస్ 2.5 మి॥లీ లేక ఫాస్ఫామిడాన్ 40 శాతం 2 మి॥లీ లేక ఎసిఫేట్ 1.5గ్రా॥లు లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2.0గ్రా. క్లోరోన్ట్రనిలిప్రోల్ 20 యస్.సి. 0.4 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి లేక చిరుపొట్ట దశలో కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి ఎకరాకు 8 కిలోలు లేదా కార్బోఫ్యురాన్ 3జి గుళికలు ఎకరాకు 10 కిలోలు వాడాలి. |
| 3. | ఆకుముడత/నాము/ తెల్ల తెగులు | గొంగళి పురుగు ఆకు ముడతలో వుండి పత్రహరితాన్ని గోకి తినివేయటం వలన ఆకులు తెల్లబడతాయి. పోటాకు దశలో నష్టం ఎక్కువ. | దుబ్బుకి 1 లార్వా లేక 2 పురుగులు సోకిన ఆకులు | పిలకదశలో తాడుతో చేనుకు అడ్డంగా 2–3 సార్లు లాగితే పురుగులు క్రిందపడి పోతాయి. క్లోరిఫైరిఫాస్ 2.5 మి॥లీ లేక ఎసిఫేట్ 1.5గ్రా. లేక కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2గ్రా॥ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి లేక కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు ఎకరాకు 8 కిలోలు వేయాలి. |

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| 4. | హిస్పా(తాటాకు తెగులు) | హిస్పా నారుమడిలో కూడ ఆశించవచ్చు. తల్లి: పెంకు పురుగుల శరీరంపై ముళ్ళు కలిగి నల్లగా వుంటాయి. పిల్ల పురుగులు, ఆకు పొరల్లో వుంటాయి.<br>పిల్ల పెద్ద పురుగులు ఆకులోని పత్రహరితాన్ని గోకి తిని వేయటం వలన తెల్లటి మచ్చలు, చారలు ఏర్పడి ఆకులు ఎండిపోతాయి. | దుబ్బుకు : 2 పెంకు పురుగులు/ 2 పురుగు ఆశించిన ఆకులు | ఆకుకొనలను తుంచి నాటాలి. ప్రొఫెనో ఫాస్ 2 మి॥లీ లేక మోనోక్రోటోఫాస్ 1.6 మి॥లీ లేక క్లోరిపైరిఫాస్ 2.5 మి॥లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. |
| 5. | వరి ఈగ | పిల్ల పురుగులు ఆశించిన ఆకులపై చిన్న రంధ్రాలు ఏర్పడతాయి. పురుగు ఆశించిన దగ్గర ఆకు తెల్లబడి గాలికి విరిగిపోవచ్చు. నాటిన 40 రోజుల లోపల మాత్రమే ఆశిస్తుంది. | - | తాటాకు తెగులుకి సిఫారసు చేసిన మందులు వాడి నివారించవచ్చు. |
| 6. | సుడిదోమ | గోధుమ వర్ణపు/తెల్లమచ్చ దోమలు దుబ్బుల అడుగున నీటి మట్టంపై వుండి దుబ్బుల నుండి రసాన్ని పీలుస్తాయి. పైరు సుడులు సుడులుగా ఎండిపోతుంది. | పిల్లదశలో : దుబ్బుకి 10 పురుగులు<br>ఈనిక దశలో: దుబ్బుకి 20 నుంచి 25 పురుగులు | తట్టుకునే రకాలు సాగు చేయాలి. పొలాన్ని అడపా దడపా ఆరబెట్టాలి. ప్రతి రెండు మీ॥లకి 20 సెం.మీల బాటలు వదలాలి. ఇతోఫెన్‌ప్రాక్స్ 2.0 మి॥లీ లేక ఎసిఫేట్ 1.5 గ్రా. లేక బిపియంసి 2 మి॥లీ ఇమిడాక్లోప్రిడ్ + ఎథిప్రోల్ 80 డబ్లు జి 0.25 గ్రా. లేక మోనో క్రోటోఫాస్ 2.2 మి॥లీ లేదా పెమెట్రోజఫ్ 50 శాతం 0.5 గ్రా. లీటరు నీటికి కలిపి వాడాలి. |

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| 7. | పచ్చదీపపు పురుగులు | పెద్ద, పిల్ల పురుగులు ఆకుల నుండి రసం పీలుస్తాయి. క్రమేపి ఆకులు పసుపు రంగుకి మారుతాయి. టుంగ్రోవైరస్‌ను వ్యాప్తి చేస్తాయి. పురుగులు ముదురు ఆకుపచ్చ రంగులో వుండి ముందు రెక్కల మీద నల్లటి మచ్చలు ఉంటాయి. | నారుమడి దశ : చ॥మీకి 1 లేక 2 పురుగులు<br>పిలక దశ : దుబ్బుకి 10 పురుగులు<br>ఈనిక దశ : దుబ్బుకి 20 పురుగులు<br>టుంగ్రోవైరస్:దుబ్బుకి ఒక పురుగు ఆశించే ప్రాంతాలు | దోమకు తెలిపిన నివారణ చర్యలు చేపట్టాలి. |
| 8. | రెల్లరాల్చు పురుగు | గొంగళి పురుగులు గింజ గట్టిపడే దశలో వెన్నులు కొరికి నష్టాన్ని కలుగజేస్తాయి. రాత్రి పూట మాత్రమే పంటకు హాని చేస్తాయి. | ఈనిక దశ : చ॥మీ.కి 4 నుంచి 5 పురుగులు | పొలానిక ముందుగా నీరుపెట్టి క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లేక ఎండోసల్ఫాన్ 2.0 మి.లీ.లను డైక్లోర్‌వాస్ 1.0 మి.లీ.తో ఒక లీటరు నీటికి చొ॥న కలిపి సాయంత్రం వేళల్లో పిచికారి చేయాలి. |
| 9. | ఆకునల్లి | పిల్ల, పెద్దనల్లి పురుగులు ఆకులను ఆశించి రసాన్ని పీల్చి వేయటం వలన ఆకులు పాలి పోయి పైరు ఎండిపోయినట్లు కనపడుతుంది. | – | నీటిలో కరిగే గంధకపు పొడి 50 శాతం 3గ్రా॥లు లేక డైకోఫాల్ 5 మి॥లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. |
| 10. | కంకిపల్లి(నల్లకంకి) | ఇవి కంటికి కనబడని సూక్ష్మ సాలీడు వర్గానికి చెందిన పురుగులు. ఇవి ఆశించిన ఆకులపై పసుపు వర్ణపు చారలు ఏర్పడి క్రమేపి ఆకు తొడిమెల లోపల, ఆకు ఈనెల్లో వృద్ధి చెందుతాయి. ఆకు అడుగు భాగాన ఈనెలపై మరియుఆకు తొడిమెలపై నల్లటి మచ్చలు ఏర్పడతాయి. గింజలపై నల్లటి మచ్చలు ఏర్పడి పాలు పోసుకోక తాలు గింజలుగా అవుతాయి. బెట్ట పరిస్థితుల్లో పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. | – | పురుగు నష్ట లక్షణాలు గుర్తించిన వెంటనే 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి. ప్రొఫెనోఫాస్ 2 మి.లీ లేక డైకోఫాల్ 5 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. |

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| 11. | త్రిప్స్ లేక తామర పురుగులు | పిల్ల, పెద్ద పురుగులు ఆకుల నుండి రసాన్ని పీల్చడం వలన ఆకుల అంచులు పైకి చుట్టుకుంటాయి. వర్షాభావ పరిస్థితుల్లో ఇవి ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి. | – | మోనోక్రోటోఫాస్ 1.6 మి॥లీ లేదా ఫిప్రోనిల్ 2.0 మి॥లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. |
| 12. | పిండినల్లి (మట్ట సుడి) | తెల్లటి మైనం లాంటి పూతతో కప్పబడిన సన్నని పురుగులు. ఆకు ఒరలలో నుండి రసాన్ని పీల్చటం వలన ఆకులు పాలి పోతాయి. మొక్కలు గిడసబారతాయి. వెన్నులు ఏర్పడవు. | – | మిథైల్–ఒ–డెమటాన్ 2 మి॥లీ. లేక మిథైల్ పారాథియాన్ 2.0 మి॥లీ.లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. |
| 13. | వరి కంపునల్లి | పిల్ల, పెద్ద పురుగులు గింజ పాలుపోసుకొనే దశలో రసాన్ని పీల్చడం వల్ల గింజలు తాలైపోతాయి. ఆశించిన పొలం నుండి చెడు వాసన వస్తుంది. తెలంగాణా, చిత్తూరు జిల్లాల్లో ఉధృతి ఎక్కువ. | దుబ్బుకి 1 లేక 2 పురుగులు | డైక్లోర్వాస్ 1.0 మి.లీ.ను ఎండోసల్ఫాన్ 2 మి॥లీ లేక క్లోరిఫైరిఫాస్ 2 మి.లీ. లేక మలాథియాన్ 2 మి.లీ. లతో లీటరు నీటికి చొప్పున కలిపి సాయంత్రం, గింజపాలుపోసుకొనే దశలో పిచికారి చేయాలి. పిచికారి పొలం అంచు నుండి చుట్టూ తిరుగుతూ మధ్యకు చేయాలి. |

**పట్టిక 6 : తెగుళ్ళ అభివృద్ధికి అనుకూల పరిస్థితులు - నివారణ చర్యలు**

| వరుస సంఖ్య | తెగులు | తెగులు ఆశించినపుడు కనబడే లక్షణాలు | నిర్ణీత తీవ్రతస్థాయి | అభివృద్ధికి అనుకూల పరిస్థితులు | నివారణ |
|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
| 1. | అగ్గితెగులు లేక మెడ విరుపు తెగులు | ఆకులపై ముదురు గోధుమ రంగు అంచుతో మధ్యలో బూడిదరంగు గల నూలుకండె ఆకారపు మచ్చలు. ఆకులు ఎండిపోయి తగులబడినట్లు కనిపిస్తాయి. వెన్నుల మెడభాగంలో ఈ తెగులు ఆశించటంవలన వెన్నులు విరిగి పోతాయి. | 5 శాతం ఆకులు | ఒక వారం రోజులపాటు రాత్రి ఉష్ణోగ్రత $18^0$-$22^0$ సెల్సియస్, గాలిలో తేమ 90 శాతంతో, మంచు (లేదా) వర్షపు జల్లులు. నవంబరు- ఫిబ్రవరి మాసాల్లో ఈ పరిస్థితులు ఉంటాయి. నత్రజని ఎక్కువైనప్పుడు తెగులు త్వరగా అభివృద్ధి చెంది ఎక్కువ నష్టం కలుగజేస్తుంది. | తట్టుకొను శక్తిగల రకాల సాగుకిలో విత్తనానికి 3 గ్రా. కార్బండైజిమ్‌ని కలిపి విత్తనశుద్ధి చేయాలి. ట్రైసైక్లోజోల్ 75 శాతం 0.6 గ్రా. లేదా ఐసోప్రోథయొలేన్ 1.5 మి.లీ. (లేక) కాసుగా మైసిన్ 3 ఎల్ 2.5 మి.లీ./లీటరు నీటికి కలిపి పైరుపై పిచికారి చేయాలి. చేనులోను, గట్లపైన కలుపు నివారించాలి. |
| 2. | పొడతెగులు లేక మాగుడుతెగులు | దుబ్బుచేసే దశనుండి కాండం/మట్ట/ ఆకులపై మచ్చలు పెద్దవై పాముపొడ మచ్చలుగా ఏర్పడుతుంది. మొక్కలు/ పైరు పూర్తిగా ఎండి పోతుంది. | 10 శాతం పిలకలు | ఉష్ణోగ్రత $28^0$-$32^0$ సెల్సియస్, గాలిలో తేమ 90 శాతం, మబ్బులతో కూడిన వర్షం, చెట్లనీడకు, పైరు చేనుపై పడిపోయి నపుడు, నత్రజని ఎరువులు ఎక్కువైనపుడు తెగులు త్వరగా అభివృద్ధి చెంది ఎక్కువ నష్టం కలుగజేస్తుంది. | విత్తనశుద్ధి, సిఫారసు చేసిన నత్రజనిని 3-4 సార్లు వేయాలి. గట్లపైన, చేనులో కలుపు లేకుండా చూడాలి. హెక్సా కొనజోల్ 2 మి.లీ. లేక వాలిడా మైసిన్ 2 మి.లీ. లేక ప్రోపికోనజోల్ 1 మి.లీ. లీటరు నీటికి కలిపి 15 రోజుల కొకసారి రెండు పర్యాయాలు మందు ద్రావణాన్ని పిచికారి చేయాలి. |
| 3. | ఆకుఎండు తెగులు | బాక్టీరియా వల్ల వస్తుంది. ఆకు అంచుల నుండి పసుపు రంగు నీటి డాగు మచ్చలుగా ఏర్పడి ఆకులు పై నుండి క్రిందికి ఎండిపోవును. | 5 శాతం ఆశించిన మొక్కలు | ఉష్ణోగ్రత $30^0$ సెల్సియస్, గాలిలో ఎక్కువ తేమ, మంచు లేదా వర్షం ఉన్నప్పుడు, గాలి, వర్షంగాని లేక గాలివాన వచ్చినచో అభివృద్ధి చెంది వ్యాపిస్తుంది. నీటి ద్వారా ఇతర చేలకు వ్యాపిస్తుంది. | తట్టుకొనుశక్తి గల రకాల సాగు. ఆరోగ్య వంతమైన పంట నుండి విత్తనాన్ని సేకరించాలి. నత్రజని యాజమాన్యం (3-4 సార్లు వేయడం) తప్పక చేయాలి. తెగులు 5 శాతం కంటె ఎక్కువైతే నత్రజని వేయడం తాత్కాలికంగా నిలుపు చేయాలి. ప్రస్తుతానికి నివారణకు మందులు లేవు. |

| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
|---|---|---|---|---|---|
| 4. | కాండంకుళ్ళు తెగులు | కాండములోపల కణుపుల మధ్య భాగ మంతా నల్లగా మారుతుంది. ఆకులు పసుపురంగుకు మారి పిలకలు చనిపోతుంటాయి. పాలు పోసుకునే దశలో కాండం కుళ్ళిన ప్రదేశం దగ్గర, పిలకలు వాలిపోయి ఎండిపోతాయి. క్రమంగా దుబ్బు అంతా ఎండిపోతుంది. | – | పొలంలో ఈ తెగులు, వ్యాధి సోకిన మొక్కల భాగాల నుండి, విత్తనం ద్వారా వ్యాపిస్తుంది. తర్వాత నీటి ద్వారా మిగిలిన పొలాలకు విస్తరిస్తుంది. | తెగులు సోకిన పొలంలో పరిశుభ్రత పాటించాలి. మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడాలి. విత్తనశుద్ధి చేయాలి. ప్రారంభ దశలో తెగులు లక్షణాలను గుర్తించి వాలిడామైసిన్ (2 మి.లీ.) లేదా హెక్సాకొనాజోల్ (2 మి.లీ.) లేదా కార్బండైజిమ్ (1 గ్రా.) లేదా బెనోమిల్ (1 గ్రా.) లీటరు నీటికి కలిపిన ద్రావణాన్ని 15 రోజుల కొకసారి 2 సార్లు పిలకలు క్రింద వరకు తడిచేలా పిచికారి చేయాలి. |
| 5. | టుంగ్రోవైరస్ | ఈ వైరస్ పచ్చదీపపు పురుగులవలన వ్యాపిస్తుంది. వైరస్ సోకిన మొక్కలు కురచగ, ఎదగక, పిలకలు తగ్గిపోతాయి, ఆకులు చివరల నుండి లేత ఆకుపచ్చ లేక నారింజ రంగులోకి మారుతాయి. ముదురు ఆకులమీద తప్పుమచ్చలు గమనించవచ్చును. వైరస్ ఆశించిన మొక్కలనుండి వెన్నులు రావు. వచ్చినా చిన్నవిగా, గింజలు గట్టిపడక తాలుగా మారతాయి. | – | వైరస్ ఆశించిన ప్రాంతాల్లో పచ్చ దీపపు పురుగులు అభివృద్ధి ఎక్కువైనపుడు | ఈ వైరస్ ఆశించిన మొక్కలను గుర్తించిన వెంటనే తీసి నాశనం చేయాలి. పచ్చదీపపు పురుగుల నివారణ చర్యలు చేపట్టాలి. |
| 6. | పొట్టకుళ్ళు తెగులు | పోటాకు తొడిమలపై నల్లటి లేదా ముదురు గోధుమ రంగు/చాక్‌లేట్ రంగు మచ్చలు ఏర్పడి వెన్నులు పొట్టలో కుళ్ళిపోతాయి. వెన్ను పాక్షికంగా మాత్రమే బయటకు వస్తుంది. వెన్నులో తాలు గింజలు ఏర్పడతాయి. గింజలు రంగు మారుతాయి. | – | రాత్రి ఉష్ణోగ్రత $20^0$ సెల్సియస్ కంటె తక్కువ, మంచుపడటం, వాతావరణం చల్లగా ఉండటం, గాలిలో తేమ ఎక్కువగా ఉంటే ఈ తెగులు అభివృద్ధి ఎక్కువ. | పొట్టదశలో ఒకసారి, 7 రోజుల తరువాత రెండవసారి కార్బండైజిమ్ 50 శాతం మందు లీటరు నీటికి 1 గ్రా. చొ॥న కలిపి పిచికారి చేయాలి. |
| 7. | మానిపండు తెగులు | పూతదశలో వస్తుంది. అండాశయం శిలీంధ్రం వల్ల ఆకుపచ్చరంగు ముద్దగా అభివృద్ధి చెంది, పసుపురంగులోకి మారి చివరకు నల్లబడి పోతుంది. | – | పూతదశలో గాలిలో ఎక్కువ తేమ శాతం ఉన్న, మంచు లేదా మబ్బులతో జల్లులు. | ప్రొపికొనజోల్ 1 మి.లీ. లేదా కార్బండైజిమ్ 1 గ్రా. లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 2.5 గ్రా. లీటరు నీటికి కలిపి వెన్నులు పైకి వచ్చు దశలో ఒకసారి, వారం రోజుల తరువాత రెండవసారి పిచికారి చేయాలి. |